నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
గురువారం 13 మార్చి 2025 పేజీలు 8

## సింగరకొండ తిరునాళ్లు జ్యోతి ప్రజ్వలన



8లో...

# జగన్ మానసిక స్థితి సరిగాలేదు

- నిరుద్యోగ యువతకు జగన్ తీరని ద్రోహం
- ఐదేళ్లల్లో మెగా డిఎస్సీ పేపర్లకే పరిమితం
- ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ లేదు
- ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.4,271 కోట్లు బకాయిలు
- తాను పెట్టిన బకాయిలకు తానే ధర్నాలకు పిలుపు హాస్యాస్పదం
- మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : తాను పెట్టిన బకాయిలకు తానే ధర్నాలకు పిలుపునివ్వటం చూస్తే జగన్ మానసిక స్థితి సరిగా లేదనిపిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం అమరావతి వెలగపూడి సచివాలయంలో మంత్రి మీడియాతో మాట్లాడారు. గత ఐదేళ్లు అధికారం వెలగబెట్టిన జగన్ సకాలంలో ఫీజు రీయంబర్స్‌మెంట్ చెల్లించకుండా రూ.4,271 కోట్లు బకాయిలు పెట్టి నేడు దానిమీద నిరసనలకు పిలుపునివ్వటం సిగ్గుచేటు అన్నారు. జగన్ పెట్టిన బకాయిలు ఫీజు బకాయిలు ఇప్పటికే మా ప్రభుత్వం రూ. 700 కోట్లు



చెల్లించింది. నా ఎస్సీలు అంటూనే ఎస్సీ విద్యార్థులకు రూ. 300 కోట్లు బకాయిలు పెడితే మా ప్రభుత్వం చెల్లించింది. జగన్ మాత్రం ఏమీ ఎరుగనట్లు ధర్నాలకు పిలుపునివ్వడం చూసి ప్రజలు చీత్కరించుకుంటున్నారు. ఉద్యోగాలివ్వకుండా యువతను మోసం చేసింది జగన్ కాదా... మెగా డీఎస్సీ అని ఐదేళ్ల కనీసం ఒక్క టీచర్ పోస్టు అయినా భర్తీ చేశారా... ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అని అయిదేళ్లలో ఎన్ని జాబ్ క్యాలెండర్లు ఇచ్చారో సమాధానం ఇవ్వాలన్నారు. కమీషన్ల కోసం రాష్ట్రంలో కంపెనీలు తరిమేసి యువతకు ఉన్న ఉపాధి లేకుండా చేశారన్నారు. ఇవన్నీ ప్రజలు మర్చిపోయారనుకుంటున్నారా.. ప్రజలు బుద్ధి చెప్పినా తీరు మార్చుకోకుండా జగన్ నాటకాల్ని ప్రజలు ఛీత్కరించుకుంటున్నారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో ప్రతిపక్షాలకు కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేదని తెలిపారు.

# జగన్‌రెడ్డి అసమర్ధత వల్లే ట్రూ అప్ ఛార్జీల భారం

- నాణ్యమైన విద్యుత్తు అందించిన ఘనత సీఎం చంద్రబాబుదే
- గ్రీన్ ఎనర్జీ, సోలార్ ద్వారా మిగులు విద్యుత్
- అసెంబ్లీలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

సూర్యప్రతినిధి, ఒంగోలు



జగన్‌రెడ్డి అసమర్థ పాలన వల్లే రాష్ట్ర ప్రజలపై ట్రూ అప్ చార్జీల భారం పడిందని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గత వైసీపీ పాలనపై అగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో జరిగిన విద్యుత్ సంస్కరణలపై ఎమ్మెల్యే మాట్లాడారు. గత

మిగతా 3లో

## వాణిజ్య రంగాల రక్షణకు చట్టాలు ఏర్పాటుకు చర్యలేవి: ఎంపి మాగుంట ప్రశ్న



ఒంగోలు, మేజర్ న్యూస్ : వాణిధ్య రంగాల రక్షణకు చట్టాలు ఏర్పాటుకు తీసుకుంటున్న చర్య లేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దేశంలోని వాణిధ్య రంగాల కొరకు చట్టాల అవసరం, ఏర్పాటుపై పరిశోధన, సర్వే, ఆధ్యయనం, ప్రస్తుత స్థితి, రక్షణ, చట్టాల ఏర్పాటుపై మద్దతు, అభ్యంతరాలు, కార్యక్రమాల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో ఎంపి మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర వాణిధ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద వివరణ ఇచ్చారు. దేశంలోని వాణిధ్య రంగాల రక్షణ కొరకు చట్టాల అవసరం, ఏర్పాటుపై చట్ట, న్యాయ మంత్రిత్వ శాఖ ఆదేశాలతో లా కమిషన్ ఆఫ్ ఇండియా సర్వే చేసిందని, వ్యాపార రంగ సేవలు, రహస్యాల రక్షణకు న్యాయవ్యవస్థ ప్రతినిధులు, విద్యావేత్తల, విదేశీ, భారత ప్రభుత్వ, పరిశ్రమల ప్రతినిధుల నుండి అభిప్రాయాలను ఆహ్వానించి సేకరించిందని తెలిపారు.

# నాణ్యమైన విద్యాబోధన ప్రభుత్వ లక్ష్యం

- రైతులకు యంత్ర పరికరాలు అందించండి
- రైతుల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేయాలి
- మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ
- ప్రాణాలు నిలిపే సంజీవని సీఎంఆర్‌ఎఫ్
- సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



పర్చూరు, మేజర్‌న్యూస్: ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని దీనిలో భాగంగానే ప్రతి గ్రామంలో మోడల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు మొదటి ఎంపిక ప్రభుత్వ విద్యాసంస్థలే కావాలనే లక్ష్యంతో మంత్రి నారా లోకేష్ పని చేస్తున్నారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విద్యాశాఖ, అగ్రికల్చర్, ఎంపీడీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రభుత్వ విద్యాసంస్థల్లో సీట్లు కోసం సిఫార్సు లేఖలు అవసరమయ్యే పరిస్థితిని తీసుకొస్తామని మంత్రి లోకేష్ ప్రకటించారంటే పాఠశాలలను ఏ విధంగా అభివృద్ధి చేస్తున్నారో అర్థం చేసుకోవాల్సిన ఉందన్నారు. ఒకటి నుంచి 5వ తరగతి వరకు ప్రతి గ్రామంలో మోడల్ స్కూల్‌ను ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రతి గ్రామంలో తల్లి దండ్రులతో ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారులు సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రజలకు అర్థమయ్యేలా

మిగతా 3లో

# భూముల పున: పరిశీలన వేగవంతం చేయాలి

- తప్పులు లేకుండా గడువులో పరిశీలన పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూముల పున: పరిశీలన ప్రక్రియ ఎలాంటి తప్పులు లేకుండా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేలా క్షేత్ర స్థాయిలో రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణతో కలసి జిల్లాలో జరుగుచున్న నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూముల పున పరిశీలన ప్రక్రియ పురోగతిపై మండలాల వారీగా రెవెన్యూ అధికారులతో

మిగతా 3లో

# పారదర్శకంగా భూముల రీసర్వే

- గత ప్రభుత్వంలో రీసర్వే పేరుతో అక్రమాలు
- వైసీపి ప్రభుత్వ భూ అరాచకాలపై గ్రామ సభలు
- భూ యజమానులకు న్యాయం చేసేలా ప్రభుత్వం చర్యలు
- క్యూఆర్ కోడ్, యూనిక్ ఐడి నెంబర్లతో పాసు పుస్తకాలు
- మంత్రి అనగాని సత్యప్రసాద్



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రజల ఆశయాలకు అనుగుణంగా కూటమి భూముల రీసర్వేకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు. భూముల రీ సర్వేపై శాసనసభ సమావేశాలలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వం పేదల, అసైన్డ్ భూములను దోచుకోవాలనే ఉద్దేశంతో 6688 గ్రామాలలో భూముల రీ సర్వే నిర్వహించిందని చెప్పారు. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వంలో జరిగిన భూ అక్రమాలను వెలికి తీసేందుకు

మిగతా 3లో

## ఇసుక ట్రాక్టర్లతో జరభద్రం సుమీ!



రేపల్లె, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుకరిచ్ లకు అనుమతి ఇచ్చి నిర్మాణరంగ ఆధారిత రంగాలకు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచారు. నిర్మాణ పనులు, భవన నిర్మాణాలు ఊపందుకున్నాయి. నిర్మాణ రంగానికి ఇసుక అవసరత ఎంతైనా ఉంది. పట్టణానికి సమీపంలో ఉన్న కృష్ణా నది ఇసుక రీచ్ ల నుండి ఇసుకను తరలించేందుకు ట్రాక్టర్లు, ట్రక్కులను, లారీలను వినియోగిస్తున్నారు. ఇసుక రవాణా వాహనాలు రహదారుల వెంబడి ప్రయాణించే టప్పుడు వాటి మీద పట్టాను కప్పి ప్రయాణించాలని రవాణా దారుల యజమానులకు అధికారులు సూచనలు చేశారు. అయినా రవాణా దారులు అధికారుల మాటను పెడ చెవిన పెట్టి వెనక వస్తున్న ప్రయాణికులకు అనేక ఇబ్బందులు కల్పిస్తున్నారు. గతంలో కళ్ళల్లో ఇసుకపడి ప్రమాదం జరిగిన సంఘటన కూడా లేకపోలేదు మైనర్లు కూడా ఇసుక రవాణా వాహనాలను ప్రమాదభరితంగా నడుపుతున్న అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. కానీ రవాణా దారులు సంబంధిత అధికారుల సూచనలను నిర్లక్ష్యం చేసి రవాణా వాహనాలపై పట్టాలను కట్టకపోవడం వలన రవాణా సమయంలో ఇసుక గాలికి చెదిరి ఆ వాహనాలు వెంబడి వస్తున్న వాహనదారుల కళ్ళల్లో పడి వాహనదారులు ఇబ్బందులు పాలవుతున్నారు. సత్వరమే అధికారులు స్పందించి సూచనలకు విరుద్ధంగా రవాణా చేస్తున్న వాహన దారులపై తగిన చర్యలు తీసుకోవాలని వాహనదా రులు కోరుతున్నారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### దర్జాగా పేకాట... డ్రోన్ చూసి పరుగో పరుగు



బాపట్ల, మేజర్‌న్యూస్: దర్జాగా పేకాట డ్రోన్ చూసి పారి పోతూ పదిమంది జూదరులు పోలీసులకు పట్టుబడిన సంఘటన బాపట్ల జిల్లా చుండూరు గ్రామంలో చోటుచేసుకుంది. బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చెయ్యడానికి నిర్మానుష్యమైన ప్రదేశాలలో నిఘా ఉంచడం కోసం డ్రోన్ లను వినియోగిస్తున్నారు. డ్రోన్ ల సహాయంతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిని గుర్తించి అదుపులోకి తీసుకోవడం జరుగుతుంది. బాపట్ల జిల్లా చుండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని యడ్లపల్లి గ్రామం లోని మారుమూల ప్రదేశంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో చుండూరు ఎస్సై రహిమాన్ వారి సిబ్బంది ఆ ప్రదేశానికి చేరుకున్నారు. మారుమూల ప్రాంతం అవడంతో పేకాట ఆడుతున్న ప్రదేశాన్ని గుర్తించడం కష్టతరంగా మారడంతో ఆ ప్రాంతంలో డ్రోన్ ను ఎగు రవేసి దట్టమైన చెట్ల మధ్య పేకాట ఆడుతున్న వారిని గుర్తించి 10 మందిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. జిల్లాలో అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు నిర్మానుష్య ప్రదేశాలలో నిఘా కోసం డ్రోన్ లను వినియోగిస్తున్నామని, ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించబో మని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

### వైసిపి యువత పోరు పేరుతో రోడ్డు ఎక్కటం సిగ్గుమాలిన చర్య: మల్లాది



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువత పోరు అనే పేరుతో మరలా యువతని మోసం చేయటానికి రోడ్డు ఎక్కటం సిగ్గుమాలిన చర్య అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ అన్నారు. బుధవారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు ముఖ్య మంత్రిగా పనిచేసిన జగన్మోహన్ రెడ్డి యువతను పట్టించుకోలేదు. జాబ్ క్యాలెండర్ ఇస్తానని యువతని నమ్మించి మోసం చేశాడు. ఈ రాష్ట్ర అభివృద్ధికి వనరుగా ఉండవల సిన యువతను నకిలీ లిక్కర్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడేలా చేశారు. జగన్మోహన్ రెడ్డి యువత జీవితాలను నాశనం చేసి ఈరోజు యువత పోరు పేరుతో రోడ్డు ఎక్కటం సిగ్గుచేటు అని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు, యువ నాయకులు లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువతకు ఉపాధి, ఉద్యోగాలే లక్ష్యంగా ప్రవేటు, ప్రభుత్వ ఉద్యోగాల కొరకు అన్వేషిస్తున్నారు అని ఆయన తెలిపారు. త్వరలో సుమారు 17000 టీచర్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వటానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని ఆయన అన్నారు.

### దేవాలయాలలో పౌర్ణమి సామూహిక హారతులు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: పౌర్ణమి సందర్భంగా సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవాలయాల్లో సామూహిక హారతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోలిక హిరణ్య కశిపుని సోదరి విష్ణు భక్తుడు ప్రహ్లాదుని సంహరించాలని ఒళ్లో కూర్చోబెట్టుకుని మంటల్లో దూకుతుంది విష్ణు యొక్క అనుగ్రహంతో ప్రహ్లాదుడు రక్షింపబడి హోలిక మంటల్లో చనిపోతుంది. రాక్షస సంహారం గుర్తుగా చెడు పై మంచి విజయం గుర్తు గా హోలీ పండుగ నిర్వహించుకోవడం జరుగుతుందని మన్మథుడుని శివుడు మూడో నేత్రంతో భస్మం చేస్తాడు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు చింతల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## షెడ్యూల్డ్ కులాల వారికి సహజ సబ్బుల తయారీ శిక్షణ



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల, బాపట్ల వారు ఐ సి ఏ ఆర్- షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ 2024-2025 సహకారంతో బాపట్ల జిల్లా ఈతేరు గ్రామంలో బుధవారం నాడు సహజ సబ్బుల తయారీ శిక్షణా కార్యక్రమాన్ని ఘనంగా ఆరంభించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈతేరు గ్రామ సర్పంచ్ మార్తమ్మ హాజరయ్యారు. వెనుకబడిన కులాల వారికి ఆర్థిక బలాన్ని చేకూర్చాలి అనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో భాగం పంచుకుని మహిళలు నిరుద్యోగ యువతీ యువకులు, చిన్న కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధి సాధించుటకు ఇది సదవకాశమని, కృత్రిమంగా చేసిన సబ్బులు వాడకుండా సహజంగా సబ్బుల తయారీ చేసుకుని చర్మవ్యాధులు రాకుండా చూసుకోవచ్చునని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ బేగ్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్నం నుండి సహజ సబ్బుల తయారీ శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది ఈ కార్యక్రమంలో సుమారు 120 మంది గ్రామస్తులు పాల్గొని సహజ సబ్బుల తయారీ శిక్షణ పొందడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమం డాక్టర్ ఇ గౌతమి ప్రధాన పరిశోధకురాలు, సహ ప్రధాన పరిశోధకులు డాక్టర్ ఎస్ బ్లెస్సి సాగర్, కె సౌజన్య నిర్వహించారు. షెడ్యూల్డ్ కులాల వారి ఆదాయ ఉత్పత్తి, జీవనోపాధి మెరుగుదల కొరకు జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు డాక్టర్ ఎన్ వినోద, డాక్టర్ సిహెచ్ సోమేశ్వరరావు, డాక్టర్ వై అరుణ కుమారి, డాక్టర్ బి సునీత, డాక్టర్ వై దిలీప్ సేన్, డాక్టర్ వై ఫణీంద్ర కుమార్, ఈతేరు గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శింగరకొండ వార్షిక తిరునాళ్లు ప్రారంభం



అద్దంకి, మేజర్‌న్యూస్: శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీనరసింహస్వామి వార్ల 70వ వార్షిక తిరునాళ్ల బుధవారం వైభవంగా ప్రారంభమైంది. రెండు దేవాలయాల వద్ద అధికారులు, ప్రధానదాత నేతృత్వంలో పతాకావిష్కరణలు జరిగాయి. ప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద ఉష్ణ, లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద గరుడ పతాకాన్ని ఆవిష్కరింరణతో తిరునాళ్ల మహోత్సవాలకు శ్రీకారం పలికారు. ముందుగా ప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద గల విఘ్నేశ్వరస్వామికి ప్రత్యేక పూజల అనంతరం ఉష్ణ పతాకాన్ని ధ్వజస్తంభ దాత మేదరమెట్ల శంకరారెడ్డి కుటుంబీకులు ఆవిష్కరించారు. సహాయ కమిషనర్ మంచి తిమ్మానాయుడు నేతృత్వంలో ఈకార్యక్రమం జరిగింది. లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద గరుడ పతాకాన్ని కార్యనిర్వహణాధికారి ఎస్.కోటిరెడ్డి ఆవిష్కరించగా అర్చకులు భాగవతుల నరసింహాచార్యుల కుటుంబీకులు పాల్గొన్నారు. ఆయా దేవాలయాల్లో పనిచేస్తున్న వేదపండితులు వంగలహరిశంకరావధాని, ప్రధానార్చకులు కోట లక్ష్మీనారాయణ, ఎస్ఎస్ ఆర్ ఆచార్యులు, వేలమూరి శ్రీరామ్మూర్తి, కోట గిరిధర్ కిషోర్, వివిధ సామాజిక సత్రాధినేతలు సందిరెడ్డి శ్రీనివాసరావు, సందిరెడ్డి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

### వసతిగృహాలకు నాణ్యమైన బియ్యం



అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కొనసాగుతున్న వసతిగృహాల విద్యార్థులకు నాణ్యమైన బియ్యం అందించే యోచనలో ప్రభుత్వం ఉందని పౌరసరఫరా శాఖ ఎండీ మంజీర్ జిలానీ సమూన్ అన్నారు. అద్దంకి పౌరసరఫరా గోదామును బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఉదయం 10 గంటలకు గోదాము వద్దకు జిల్లా పౌరసరఫరా అధికారి విలియమ్స్ తో కలిసి వచ్చారు. అద్దంకి గోదాము వద్ద అంగన్ వాడీ కేంద్రాలకు అందించే మూడు కిలోలబియ్యం తయారీ యంత్రాన్ని పరిశీలించి, కూలీలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతిగృహాలకు నాణ్యమైన 25 కిలోలబియ్యం అందించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. అద్దంకి గోదాము వద్ద గల యంత్రం ద్వారా 25 కిలోల బస్తాల్లో బియ్యం నిల్వలు ఉంచి సరఫరా చేయనున్నట్లు తెలిపారు. అవసరాన్ని బట్టి ఇక్కడ తయారైన బియ్యం బస్తాల నిల్వలను బాపట్ల, ప్రకాశం తదితర జిల్లాల్లోని వేర్వేరు ప్రాంతాలకు తరలిస్తామన్నారు. ఆయన వెంట జిల్లా పౌరసరఫరా అధికారి విలియమ్స్, కార్యాలయ మేనేజరు షర్మిల, ఉపతహసీల్దార్ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

### మిరపకు బిందు సేద్యం పద్ధతిలో అధిక దిగుబడులు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మిరపకు బిందు సేద్య పద్ధతిలో తడి తడిపితే అధిక దిగుబడులు వస్తాయని మండల వ్యవసాయ అధికారి బి.ప్రసాద్ రావు తెలిపారు. నీరు, ఎరువులు ఆదా చేసుకోవడంతో పాటు, నాణ్యమైన అధిక ఫలసాయాన్ని పొందవచ్చని ఆయన అన్నారు. ప్రతి ఎత్తుమడి మధ్యలు ఒక లాటరల్ పైపును పరచడం జరుగుతుందని తెలిపారు.

### వీడియో ఫండ్ ఫ్లాగ్ ఫండ్ అందించిన ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఏఆర్ విభాగంలో ఎఎస్ఐ గా విధులు నిర్వహించే ఏఆర్ఎస్ఐ 1626, ఎమ్.సంపూర్ణ రావు 1991 సం.లో కానిస్టేబుల్ గా నియమితులయ్యారు. ది:10.01.2025 న విధులకు వెళుతూ చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి 216 పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారి సతీమణి మార్తమ్మకు విడో ఫండ్ రూ.50,000/-, ఫ్లాగ్ ఫండ్ రూ. 25,000/- ల చెక్కులను జిల్లా ఎస్పీ స్వయంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనివాసరావు, బి సెక్షన్ సూపర్డెంట్ కే రాధిక ఇతర అధికారులు ఉన్నారు.

### వైయస్సార్సీపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గాదె యువసేన ఆధ్వర్యంలో పిట్టలవానిపాలెం మండల కేంద్రంలోని వైయస్సార్ ఐలాండ్ సెంటర్ లో వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహానికి, ఎంపీడీవో ఆఫీస్ వద్ద ఉన్న విగ్రహాలకు పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అభిమానులు కార్యకర్తల నడుమ అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గోవతోటి విజయ్,దేగల రవిరెడ్డి, అలవల అశోక్ రెడ్డి,బాల శివకృష్ణారెడ్డి, గోవతోటి అజయ్,పులి నాగేశ్వరరావు,చేబ్రోలు రవికుమార్, కుంచల కిరణ్ కుమార్ రెడ్డి, గాదె యువసేన పాల్గొన్నారు.

### ఆదరణ 3 పథకంపై సంఘ నాయకులతో సమావేశం



నిజాంపట్నం, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ కులాలకు ఆదరణ 3 పథకం కింద ఈనెల 13వ తేదీ గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించబడునున్నట్లు ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదరణ 3 పథకం కింద బట్టలు తయారీ, కమ్మరి, కంచు పనివారు, వడ్రంగి, రజక, నాయి బ్రాహ్మణ, భవన నిర్మాణ పనివారు, దర్జీ, కుమ్మరి, నేతపని, సాధారణ పవర్ టూల్స్, స్వర్ణకారులు, పాలవ్యాపారం, మొదలగు బీసీ సంఘాలు, వృత్తి సంఘాల నాయకులతో నిజాంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 13వ తేదీ 11 గంటలకు సమావేశం నిర్వహించబడుతున్నట్లు పై తెలపబడినవాడు తప్పకుండా హాజరుకావాలని ఆమె కోరారు.

# నాణ్యమైన విద్యాబోధన ప్రభుత్వ లక్ష్యం



**మొదటి పేజీ తరువాయి** ప్రభుత్వ విధానాన్ని తెలియజేయాలన్నారు. ప్రపంచం మొత్తం ఏపీ మోడల్ ఎడ్యుకేషన్‌ను సందర్శించేలా పాఠశాలను అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

**రైతులకు యంత్ర పరికరాలు అందించండి**

రైతుల అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతుల ఉన్నతి కోసం అనుక్షణం పనిచేస్తుందన్నారు.

**ఆర్థికంగా ఎదిగేలా భరోసా**

పేద మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలని లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేదరికం లేని సమాజమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అనేక సంస్కరణలకు రూపకల్పన చేసిందన్నారు. ప్రతి ఒక్కరిని లక్ష అధికారులు చేయడమే లక్ష్యంగా చంద్రబాబు విజన్‌తో పనిచేస్తున్నారన్నారు. స్వశక్తిపై ఎదిగేందుకు వారికి అండగా నిలిచేందుకు 50 వేల సబ్సిడీతో వివిధ పథకాలను అమలు చేశామని, దీనిలో భాగంగా 14 లక్షల రుణాలను అందించినట్లు పేర్కొన్నారు.

**మహిళలకు టైలరింగ్ శిక్షణతో ఉపాధి**

మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో ఎమ్మెల్యే ఏలూరి సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో టైలరింగ్ ప్రత్యేకంగా శిక్షణ కేంద్రాలను గుర్తించాలన్నారు. ఎంపీడీవోలు శ్రీనివాసరావు ప్రద్యుమ్న, శ్రీనివాస్, శ్రీనివాసమూర్తి,కృష్ణ లు పాల్గొన్నారు.

**పేదలకు భరోసా సీఎంఆర్‌ఎఫ్**

పర్చూరు నియోజకవర్గంలో అనారోగ్యంతో కార్పొరేట్ వైద్యం చేయించుకోలేని వేలాదిమందికి సీఎంఆర్‌ఎఫ్ భరోసాగా నిలిచిందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు 271 మందికి 3.23 కోట్ల అందజేసినట్లు పేర్కొన్నారు. బుధవారం 26 మందికి 26 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు.

**సమస్యలు వింటూ.. పరిష్కారం చూపుతూ**

ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయానికి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు వారి సమస్యలు వింటూ వాటి పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. పలువురు ప్రజలు అనేక సమస్యలను ఎమ్మెల్యే ఏలూరి దృష్టికి తీసుకువచ్చారు. పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా చొరవ చూపారు.

# పారదర్శకంగా భూముల రీసర్వే

**మొదటి పేజీ తరువాయి** గ్రామ సభలు నిర్వహించామన్నారు. గ్రామ సభ్యుల ద్వారా 2,79,712 ఫిర్యాదులు స్వీకరించామన్నారు. గత పాలకులు తమ అనునాయులకు భూములను అంటగట్టే దురుద్దేశంతో తప్పులు తడకగా రీసర్వే నిర్వహించిందని ఆరోపించారు. భూ సమస్యల పరిష్కారం కోసం కూటమి సర్కార్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వచ్చిన ఫిర్యాదులలో 98 శాతం అనగా 2,74, 327 అర్జీలను పరిష్కరించామని తెలిపారు. జాయింట్ ఎల్పీఎంలలో ఏర్పడిన సమస్య కారణంగా భూ యజమానులు, భూములను మ్యుటేషన్ చేసుకునేందుకు ఇబ్బందులు ఏర్పడ్డాయని చెప్పారు. ఒకే ఎల్పీఎంలో వేర్వేరు భూ యజమానులు ఉండడంతో వారిని వ్యక్తిగత ల్యాండ్ పార్సిల్స్‌గా సబ్ డివిజన్ చేసేంత వరకు తమ ఆస్తులను మ్యుటేషన్ లేదా రిజిస్ట్రేషన్ చేయించడానికి అవకాశం లేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. జాయింట్ ఎల్పీఎంలను విడగొట్టి రిజిస్ట్రేషన్‌కు అనుకూలంగా మార్చేందుకు గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆన్లైన్ సబ్ డివిజన్ సిటిజన్ సర్వీసులను ప్రవేశపెట్టామన్నారు. సబ్ డివిజన్ చేసుకునే భూ యజమానులకు జనవరి నుండి ఆరు నెలల పాటు ఫీజు నుండి మినహాయింపు నిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తు చేశారు. ఇప్పటివరకు సబ్ డివిజన్ కోసం 85,571 దరఖాస్తులు రాగా 69,142 దరఖాస్తులను పరిష్కరించామన్నారు. భూముల రీ సర్వే అంతా తప్పుల తడకగా మారటంతో భూ విస్తీర్ణం, సరిహద్దు, పేర్లు దిద్దుబాటు, భూ వర్గీకరణ సమస్యలపై భూ యజమానులు అసంతృప్తి వ్యక్తం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం భూముల రీ సర్వేను తిరిగి ప్రారంభించిందని, అయితే ఈసారి ప్రతి మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్‌గా ఎన్నుకొని రీ సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి రైతులకు ఇచ్చే పాస్ పుస్తకాలలో క్యూఆర్ కోడ్ ప్రత్యేక యూనిట్ ఐడి నంబర్తో దాదాపు 21 లక్షల నూతన పాస్ పస్తకాలు అందజేస్తున్నట్లు తెలిపారు.

# భూముల పున: పరిశీలన వేగవంతం చేయాలి

**మొదటి పేజీ తరువాయి** సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిషేధిత భూముల జాబితాలో నుంచి తొలగించిన భూములు చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ అయ్యాయా లేదా పూర్తిస్థాయిలో ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పున పరిశీలన జరగాలన్నారు. ఈ ప్రక్రియపై సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు, ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ద సారించాలన్నారు. ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, కనిగిరి ఆర్డిఒ కేశవర్ధన్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, సత్యనారాయణ, తహసిల్దార్లు, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి అసమర్థత వల్లే ట్రూ అప్ ఛార్జీల భారం

**మొదటి పేజీ తరువాయి** వైసీపీ పాలనలో విద్యుత్ రంగాన్ని నష్టాల బాట పట్టించారని, సాంప్రదాయ విద్యుత్‌ను ప్రోత్స హించకుండా ధర్మల్ విద్యుత్‌ను కొనుగోలు చేసి ట్రూ అప్ చార్జీల పేరుతో రూ. 15 వేల కోట్లు, డిస్కమ్‌ల మీద అదనంగా రూ. 9 వేల కోట్లు, ఆర్థిక భారం రాష్ట్ర ప్రజలపై మోపాడని, 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన ఘనత జగన్‌రెడ్డిదే అన్నారు. అదే విధంగా రైతుల పేరు చెప్పి అధికారంలోకి వచ్చి రైతుల మోటార్లకు మీటర్లు బిగించి రైతులకు వెన్ను పోటు పొడిచారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నంత కాలం ప్రజలపై ఎటు వంటి విద్యుత్ చార్జీల భారం మోపలేదని, ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చాక ప్రజలపై ఎటువంటి ఆర్థిక ఇబ్బందులున్నా ఎస్సీ, ఎస్టీలకు పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా ఉచితంగా విద్యుత్ అందించే విధానానికి సీఎం చంద్రబాబ, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవీకుమార్ శ్రీకారం చూట్టారన్నారు. రాష్ట్రంలో నాణ్యమైన విద్యుత్, మిగులు విద్యుత్ లక్ష్యంగా ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.. గ్రామ స్థాయిలో లైన్‌మెన్‌ల కొరతను భర్తీ చేయాలని కోరారు.

# ప్రముఖుల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలి:జిల్లా ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ముఖ్యమైన ప్రముఖుల భద్రత విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. పోలీస్ శాఖలలో విధులు నిర్వహిస్తున్న పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్స్‌లకు బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ పలు సూచనలు చేశారు. జిల్లావ్యాప్తంగా వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖుల, అత్యంత ప్రముఖుల వద్ద వారి వ్యక్తిగత భద్రత నిర్వహించే పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్స్ నిరంతరం అప్రమత్తంగా ఉంటూ తమను తాము రక్షించుకుంటూ, తాము రక్షణ కల్పించవలసిన ప్రముఖులకు ఎలాంటి ప్రమాదం లేకుండా వారికి భద్రత అందించాలన్నారు. ప్రముఖ వ్యక్తులకు అహర్నిశలు వెన్నంటే ఉంటూ రక్షణ కల్పించవలసిన బాధ్యత పిఎస్ఓలదేన్నారు. క్రమం తప్పకుండా శిక్షణ పొందాలని, శిక్షణ ద్వారా ఆయుధాలను ఉపయోగించడంలో నైపుణ్యం, ఆత్మరక్షణ మెరుగుపడు తుందని, నీట్ గా యూనిఫాం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ఐ రమణ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## 'చంద్రబాబుకు వర్గీకరణ మీద ఉన్న శ్రద్ధ దళిత సంక్షేమం మీద లేదు'




చీరాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్లో అధికారంలో ఉన్నది కూటమి ప్రభుత్వం కాదని కులతత్వ ప్రభుత్వమని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. చీరాలలోని దళిత మహాసభ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ మహిళా దినోత్సవం రోజు లక్ష మంది మహిళలకు కుట్టు శిక్షణను ప్రారంభించిన కూటమి ప్రభుత్వం, ఎస్సీ ఎస్టీ మహిళలకు అవకాశం కల్పించకపోవడం కుల వివక్షేనని మండిపడ్డారు. స్వయం ఉపాధి కోసం రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ మహిళలు మినహా, లక్షమంది బిసి, ఈడబ్ల్యూఎస్, కాపు మహిళలకు రూ.255 కోట్లతో శిక్షణ ఇవ్వటంతో పాటు, వారికి ఉచితంగా కుట్టు మిషన్లను ఇస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇంటింటికి సంక్షేమ పథకాలు అందిస్తామని టిడిపి బిజెపి జనసేన పార్టీలు ప్రకటించాయన్నారు. అన్ని కులాల ప్రజలు ఓట్లతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, అధికారం చేపట్టాక ఎస్సీ ఎస్టీలను నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జూలియన్,మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, దళిత నాయకులు కాకుమాను రవి తదితరులు పాల్గొన్నారు.

## బాదినేనిపల్లిలో గడ్డివాములు దగ్ధం



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బాధినేని పల్లె గ్రామంలో ప్రమాదవశాత్తు నిప్పంటుకొని సుమారు 10 గడ్డివాములు దగ్ధమైన సంఘటన బుధవారం నాడు చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మధ్యాహ్న సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వామిదొడ్లకు సమీపంలో నిప్పంటించడంతో ప్రమాదవశాత్తు తగులుకొని సుమారు మూడు లక్షల విలువ చేసే గడ్డివాములు దగ్ధమై నట్లు తెలియజేశారు. స్థానిక ఫైర్ స్టేషన్కు సమాచారం అందించడంతో వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరి మంటలను అదుపు చేయడంతో ప్రమాద తీవ్రత తగ్గిందని తెలియజేశారు. అయితే మంటలను అదుపు చేయాలని స్థానికులు ప్రయత్నించే సందర్భంలో కొంతమందికి గాయాలైనట్లు సమాచారం. గత సంవత్సరం కూడా ఇదే సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో ఇదేవిధంగా నష్టపోయామని రైతన్నలు వాపోయారు.

## ఘనంగా వైసీపీ ఆవిర్భావ వేడుకలు

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాలలో వైసీపీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గడియార స్తంభం సెంటర్‌లోని దివంగత రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి చీరాల వైసీపీ ఇంచార్జీ కరణం వెంకటేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. సందర్భంగా ఇంచార్జీ కరణం వెంకటేష్ మాట్లాడుతూ కార్యకర్తలే పునాదులుగా ఏర్పడి 15 ఏళ్లగా ప్రజాక్షేత్రంలో వైసిపి బలమైన పార్టీగా నిలబడిందన్నారు. ఐదేళ్ల అధికారం అనంతరం కొన్ని అనుకోని కారణాలతో మళ్లీ ప్రజల పక్షాన పోరాడాల్సిన బాధ్యత ప్రతి వైసిపి కార్యకర్తకు వచ్చింద న్నారు. జగన్మోహన్ రెడ్డి స్ఫూర్తితో వైసిపి కార్యకర్త కష్టపడి పనిచేస్తే రాబోవు రోజుల్లో కచ్చితంగా అధికారాన్ని చేపడుతామని చేప్పారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొనగల చేసిన బాబు, పట్టణ అధ్యక్షుడు వాసు బాబు, గవిని శ్రీనివాసరావు, కౌన్సిలర్లు ఇతర నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పరిశీలనలో జర్నలిస్టులకు నివేశన స్థలాలు



రేపల్లె, మేజర్‌న్యూస్: జర్నలిస్టులకు నివేసిన స్థలాల ఏర్పాటు అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. శాసనసభ సమావేశాలలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని హడావిడి చేసి మోసం చేశారని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం నవంబర్ 11, 2023 వ సంవత్సరంలో రాష్ట్రంలో ఉన్న జర్నలిస్టులకు నివేశన స్థలాలు మంజూరు చేస్తామంటూ జీవో 535ను జారీ చేసిందని వివరించారు. అయితే ప్రభుత్వం సేకరించిన భూమి ఖరీదులో 40 శాతం జర్నలిస్టులు భరించాలనే నిబంధనను పొందుపరిచారని చెప్పారు. సామాన్య జర్నలిస్టులకు ఉచితంగా అందించాల్సిన నివేశన స్థలాలను కఠినమైన నిబంధనలను, ఆంక్షలు విధించి మోసం చేశారని ఆరోపించారు. 2014లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జర్నలిస్టుల పట్ల సానుకూలంగా వ్యవహరించారని గుర్తు చేశారు. సకాలంలో అక్రిడేషన్ కార్డులు మంజూరు, జర్నలిస్టులకు ప్రమాద భీమా ఏర్పాటు, జర్నలిస్ట కుటుంబంలో చదువుకునే పిల్లలకు పాఠశాల, కళాశాలలో రాయితీ తదితర అంశాలను తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రభుత్వ పాలనలో భాగస్వాములుగా వ్యవహరిస్తూ నిస్వార్థంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. అయితే జర్నలిస్టులకు నివేశన స్థలాలు మంజూరు చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని చెప్పారు. ఏ మండల కేంద్రంలో పనిచేసే విలేఖరికి అదే మండల కేంద్రంలో నివేశన స్థలాలు మంజూరు చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రేషన్ కార్డ్ ఆధారంగా జర్నలిస్టులు పనిచేస్తున్న మండల కేంద్రాలను గుర్తించి నివేశన స్థలాలు మంజూరు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వ న్యాయం చేస్తుందని భరోసా కల్పించారు.

## అసంపూర్ణ గృహాల నిర్మాణానికి ప్రభుత్వ సాయం



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో 2019 -2024 మధ్యకాలంలో ఎస్సీ,ఎస్టీ, బీసీలకు గృహాలు మంజూరై వివిధ దశలలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న వాటిని పూర్తి చేసుకోవడానికి అదనంగా ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాల కోసం అదనపు ఆర్థిక సహాయం అందించే అంశాలపై జిల్లా కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2019-2024 మధ్యకాలంలో ఎస్సీ, ఎస్టీ బీసీలకు మంజూరైన గృహాలు 16085 వివిధ దశల్లో నిర్మాణాలు అసంపూర్తిగా నిలిచిపోయాయని తెలియజేశారు. ఇటీవల జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో అసంపూర్తిగా నిలిచిపోయిన గృహ నిర్మాణాల విషయమై జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందిస్తూ తక్షణమే నిలిచిపోయిన గృహ నిర్మాణాలు పూర్తి చేసుకోవడానికి చర్యలు తీసుకున్నారని ఆయన తెలియజేశారు. డిసెంబర్ 30 లోపు పూర్తి చేసుకున్న గృహాలకు కూడా అదనపు ఆర్థిక సహాయం అందిస్తామని ఆయన తెలిపారు. అసంపూర్తిగా ఉన్న గృహాలను పూర్తి చేసుకోవడానికి స్వయం సహాయక సంఘాలకు 50 వేల నుండి లక్ష రూపాయ లు వరకు బ్యాంక్ లోన్ సౌకర్యం కల్పించడానికి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై. వెంకటేశ్వరరావు, గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ 3 పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



కొమరోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా ప్రతిష్టాత్మకంగా ఆదరణ త్రీ పథకాన్ని ప్రవేశపెట్టి దాని ద్వారా కులవృత్తులను ప్రోత్సహించడానికి పనిముట్లు అందజేయడం కోసం ప్రణాళికను సిద్ధం చేసిందని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి బుధవారం నాడు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బీసీ కుల సంఘ నాయకులు మరియు సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలో పథకం ద్వారా పనిముట్ల కొరకు అప్లై చేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నందున అందరూ సిద్ధంగా ఉండాలని, ప్రభుత్వం 90శాతం సబ్సిడీతో పనిముట్లును అందజేయడానికి సిద్ధంగా ఉందని దీనిని అందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు. దరఖాస్తు చేయగోరే అభ్యర్థులు కుల ధృవీకరణ పత్రాలు సిద్ధం చేసుకుని ఉంచాలని, ప్రభుత్వం దరఖాస్తు తేదీలు ప్రకటించిన వెంబడే దరఖాస్తు చేసుకున్నట్లయితే అర్హులైన వారందరికీ ఆదరణ పథకం కింద పనిముట్లను పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో ఈఓఆర్డి బ్రహ్మయ్య స్థానిక మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బోనేని వెంకటేశ్వర్లు, తిరుమలరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, స్థానిక బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ మల్లేశ్వర స్వామి వారి కళ్యాణం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం శ్రీ మల్లేశ్వర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణమునకు తలంబ్రాలు బియ్యం,మెట్టెలు, మంగళసూత్రాలను అద్దేపల్లి-భట్టిప్రోలు పద్మశాలియ బహుత్తమ సంఘం వారిచే సమర్పించబడ్డాయి దేవాలయ ప్రాంగణంలో అసహ భక్తుల నడుమ జగజ్యోతి నిర్వహించారు.అద్దేపల్లి నుండి ప్రత్యేక వాహనంపై మేళ తాళాలతో బాణాసంచా పేలుళ్ళతో యువత అమ్మవారిని ఊరేగింపుగ తీసుకురాగా,స్వామి వారిని కోవెల నుండి ప్రత్యేక వాహనంలో తోడ్కొని వెళ్లి ఎదురుకోల నిర్వహించారు.స్వామి -అమ్మవారి తరపున పద్మశాలియ బహుత్తమ సంఘం సభ్యులు పెద్దలుగా వ్యవహరించారు. అనంతరం తిరువీదుల నాని నాగార్జున డాక్టర్ రోజా దంపతులు స్వామివారి కల్యాణంలో పాల్గొని పూజలు చేశారు. కళ్యాణ పూజను బ్రహ్మశ్రీ కౌతాసత్య వెంకట నాగరాజేష్ శర్మ, దండిభోట్ల రాజేంద్రప్రసాద్ అర్చక పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టులు కొడాలి లక్ష్మీకాంతరావు, పానకాల రావు,రామశాస్త్రి శంకర్రావు,దేవాలయ కార్యనిర్వాహణాధికారి శనగవరపు కుమార్ బాబు, అద్దేపల్లి, భట్టిప్రోలు పద్మశాలీయ సంఘ సభ్యులు పర్యవేక్షించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వేమూరు మండలం జంపని గ్రామానికి చెందిన(7 గురు)జొన్న రాణమ్మ,నూర్ బాషా ఖాసిం వలి,షేక్ మస్తాన్ వలి,గుమ్మా కోటేశ్వరరావు,మైలా బిక్షాలు,షేక్ శంషాద్, తాడిబోయిన ప్రియాంక లు అనారోగ్యంతో ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్స చేఇంచు కున్నారు.చికిత్స కోసం అయిన బిల్లులను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్‌ఎఫ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో జొన్న రాణమ్మ కు రూ 60,000 లు,నూర్ బాషా ఖాసిం వలి కి రూ 54,381లు,షేక్ మస్తాన్ వలి కి రూ 50,933 లు,గుమ్మా కోటేశ్వరరావు రూ 50,000 లు,మైలా బిక్షాలు కు రూ 48,016 లు,షేక్ శంషాద్ రూ 30,786 లు,తాడిబోయిన ప్రియాంక కు రూ 25,000 లు మంజూరయ్యాయి.మొత్తం రూ 3,19,116లు మంజూరు చేసి ఉన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కుల రూపంలో వేమూరు శాసనసభ్యులు ఆనందబాబు బుధవారం అందించారు.

## జిల్లా సమాఖ్య అధ్యక్షురాలుగా గడ్డం కవిత ఏకగ్రీవం




ఒంగోలు, కొండపి, టంగుటూరు: ప్రకాశం జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా టంగుటూరు మండలానికి చెందిన గడ్డం కవిత ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా డైరెక్టర్ నారాయణ తెలిపారు. ఒంగోలులోని టిటిడిసి కార్యాలయంలో బుధవారం జరిగిన జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ఎన్నికల్లో 38 మండలాలకు చెందిన మండల సమాఖ్య అధ్యక్షురాలు, ఆఫీస్ బేరర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు గడ్డం కవిత మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్ష పదవికి ప్రతిపాదించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం నుండి పేదలకు అందాల్సిన ప్రతి ఒక్క సంక్షేమం ప్రతి గడపకు చేర్చడంలో గుర్తు చేస్తానని ఆమె అన్నారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ నారాయణ మాట్లాడుతూ కందుకూర్ కందుకూర్ జిల్లాలో చాలా ప్రాంతాల్లో గ్రూప్ సభ్యుల సమావేశాలు, గ్రామీణ పేద ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు సరిగ్గా అందడం లేదన్నారు. త్వరలో క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధ్యతారహితంగా పనిచేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. లీగల్ కోఆర్డినేటర్ బి.రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. కార్యవర్గ సభ్యులుగా పటాన్ జైనాభి, పి.మేరమ్మ, సిహెచ్ ఝాన్సీ రాణి, కె.నాగలక్ష్మమ్మను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ చిరుతోటి నరసింహారావు, ఎన్నికల అధికారిగా రాచర్ల ఎపియం రమేష్ బాబు, లీగల్ కోఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య తదితరులు హాజరయ్యారు.

## మురికి నీటి కుంట సమస్య పరిష్కారంపై హర్షం





మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని బోడపాడు గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా మురికి నీరు నిల్వ గుంత సమస్యను గ్రామ టిడిపి నాయకులు బొగ్గు శేఖర్ రెడ్డి, గ్రామ టిడిపి నాయకులతో కలిసి పరిష్కరించారు. గ్రామంలోని ఒక ప్రదేశంలో మురికి నీరు నిల్వ ఉండటంతో దోమల బెడద, దుర్వాసన వెదజల్లుతుండడంతో పరిసర ప్రాంతాలలో నివసించే ప్రజలు అసౌకర్యానికి అనారోగ్యానికి గురవుతూ ఉన్నారు. జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా గ్రామంలో పర్యటించిన సమయంలో పరిసర ప్రాంతాలలో నివసించే గ్రామస్తులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ సమస్యను వీలైనంత త్వరలో పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. గ్రామ టిడిపి నాయకులు బొగ్గు శేఖర్ రెడ్డి సహకారంతో మురికి నీరు నిల్వ ఉన్న పరిసర ప్రాంతాల వారితో మాట్లాడి ప్రొక్లెన్ ద్వారా మురికి నీటిని బయటకు పంపించే మార్గం చేశారు. కొన్ని సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న మురికి నీటి సమస్యను గ్రామ టిడిపి నాయకులు పరిష్కరించడంతో పరిసర ప్రాంతాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. టిడిపి నాయకులు కందుల పరమేశ్వర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## యువత పోరు కార్యక్రమం విజయవంతం



బాపట్ల, మేజర్‌న్యూస్: వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు యువత పోరు కార్యక్రమం బాపట్ల జిల్లాలో విజయవంతంగా ముగిసింది. నిరుద్యోగ భృతి, విద్యార్థుల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. నిరుద్యోగులు యువకులతో కలిసి బుధవారం బాపట్ల రథం బజార్ కోన భవన్ వైఎస్సార్సీపీ కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీతో వెళ్లి పోలీసులు ఏర్పాటుచేసిన మార్కెట్లను తోసుకుంటూ పోలీసులను నెట్టుకుంటూ కలెక్టరేట్ ప్రాంగణంలోకి చేరుకొని పెద్ద ఎత్తున నినాదాలు చేసి బైఠాయించారు. ఈ క్రమంలో ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పి రామాంజనేయులు ఏడు నియోజకవర్గాల సమన్వయకర్తల వరకు అనుమతించారు. వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షుడు మేరుగు నాగార్జున, బాపట్ల సమన్వయకర్త కోన రఘుపతి, చీరాల సమన్వయకర్త కరణం వెంకటేష్, వేమూరు సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు, రేపల్లె సమన్వయకర్త డాక్టర్ ఈవూరి గణేష్, పర్చూరు సమన్వయకర్త గాదె మధుసూదన్ రెడ్డి, అద్దంకి సమన్వయకర్త హనిమిరెడ్డి జిల్లా కలెక్టర్ వెంకట మురళి కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జనసేన ఆవిర్భావ వేడుకలకు తరలిరావాలి



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల రూరల్ ఈనెల 14వ తేదీన పిఠాపురంలో జరగనున్న జనసేన ఆవిర్భావ వేడుకలకు చీరాల పరిసర ప్రాంతాల నుంచి జనసేన కార్యకర్తలు తరలిరావాలని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆమంచి స్వాములు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా బుధవారం రోటరీ కమ్యూనిటీ హాలులో ఆవిర్భావ వేడుకలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ప్రతినిధులు ఆవిష్కరించారు. వైసీపీ ఘోరా ఓటమిలో జనసేన పార్టీ ఏ విధంగా పనిచేస్తుందో రాష్ట్ర ప్రజలకు పూర్తిగా తెలుసు అన్నారు. చీరాల నుంచి ఆవిర్భావ సభకు భారీగా తరలిరావాలని కోరారు. గూడూరి శివరాంప్రసాద్, మామి డాల శ్రీనివాసరావు, లక్కకుల లక్ష్మి, హనుమకొండ కిషోర్, దుగ్గిరాల మార్కండేయులు పాల్గొన్నారు.

## సరస్వతిదేవి విగ్రహావిష్కరణ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న దోర్నాల మండల పరిషత్ ప్రాథమిక కోన్నత పాఠశాలలో సరస్వతిదేవి విగ్రహ ఆవిష్కరణ బుధవారం మండల విద్యాశాఖఅధికారి బి.మస్తాన్‌నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు, విద్యార్థులు, గ్రామపెద్దలు ముందుకు వచ్చి విగ్రహాన్ని ఏర్పాటుచేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రదానోపాధ్యాయులు ఎం.శ్రీనివాసులు, ఉపాధ్యా యులు, విద్యార్థిని విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యువత పోరు కాదు.. వైసిపి ఉనికి పోరు

### నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, మేజర్‌న్యూస్: యువత భవితను తీర్చిదిద్దే లోకేష్ అని, యేటా జాబ్ క్యాలెండరు అని చెప్పి యువత ను జగన్ మోసం చేశాడని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. వైసిపి పార్టీ మనుగడ కోసం ఫీజు రీయింబర్స్మెంట్‌పై యువత పోరు పేరుతో పార్టీ ఉనికికి ఫీజు రీయింబర్స్మెంట్, జాబ్ క్యాలెండర్, డీఎస్సీ పేరుతో ధర్నాలు చేసే అర్హత లేదని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు విద్యార్థులకు చెల్లించాల్సిన 4,271 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించకుండా విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసి ఇప్పుడు బకాయిలపై తానే ఆందోళనలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసిపి నాయకులు ఫీజు రీయింబర్స్మెంట్‌పై ఆందోళనకు పిలుపునివ్వడం చూస్తుంటే దొంగే దొంగ అని అరచినట్లుందని అన్నారు. గుడ్లు 200 కోట్లు, చిక్కి 60 కోట్లు కూడా చెల్లించకుండా మోసం చేసింది వైసిపినే అన్నారు.

ఇటీవలే మంత్రి నారా లోకేష్ 788 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను విడుదల చేసిందని, పీజీ విద్యార్థులకు కూడా తిరిగి ఫీరీయింబర్స్మెంట్ ప్రారంభించేలా నారా లోకేష్ ఆలోచన చేయటం శుభదాయకం, వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తాం, ఏటా డీఎస్సీ ఇస్తాం అని చెప్పి 5 ఏళ్లు ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా దగా చేసిందని వైసిపి నాయకుల మాటలు విద్యార్థులు యువకులు వినే పరిస్థితి లేదని దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు.

# పోలీసుల వాహనాలు కండీషన్‌లో ఉండాలి: ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా సేవలకు వినియోగించే పోలీస్ వాహనాలను మంచి కండిషన్‌లో ఉంచుకోవాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచించారు. పోలీస్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం నందు ఉన్న పలు రకాల పోలీసు వాహనాలను, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లకి పోలీస్ అధికారులకు కేటాయించిన వాహనాల పనితీరును, వాటి నిర్వహణను బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ పరిశీలించి పోలీస్ అధికారులకు, డ్రైవర్ సిబ్బందికి పలు సూచనలు తెలియచేశారు. శాంతి భద్రతలను కాపాడుకోవడంలో పోలీసు వాహనాలు ఎంతో ముఖ్యమని, రాత్రి వేళ పెట్రోలింగ్ వాహనాలు నిరంతరంగా తిరగాలన్నారు. వివిధ పోలీసు స్టేషన్లకు సంబంధించిన వాహనాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, కండీషన్‌లో ఉంచుకోవాలని, పోలీసు స్టిక్కర్స్, అత్యవసర హారన్ మొదలైనవి సక్రమంగా అమర్చుకోవాలని, రిపేరు డెంటింగ్ వస్తే వెంటనే చేయించాలని, డ్యూటీలోని డ్రైవర్లు నీట్ టర్న్ ఔట్ యూనిఫారం కలిగి ఉండాలని సూచించారు. ఎస్పీ వెంట ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ఐ రమణ రెడ్డి, ఏఎంవిఐ ధర్మవేంద్ర, ఎంటి సెక్షన్ సిబ్బంది ఉన్నారు.

## సింగరకొండ తిరునాళ్లకు రామచంద్రయాదవ్



ఉలవపాడు, మేజర్‌న్యూస్: భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ ఈనెల 14వ తేదీ సాయంత్రం 6:00 గంటలకు అద్దంకి నియోజకవర్గంలోని సింగరకొండలో జరిగే తిరుణాలకు వస్తున్నట్లు భారత చైతన్య యువజన పార్టీ మాజీ రాష్ట్రసమన్వయ సారధి మిరియం శ్రీనివాసులు బుధవారం తెలిపారు. సింగరకొండలో జరుగుతున్న తిరునాళ్ల సందర్భంగా భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు మీసాల సామ్రాజ్యం ఆధ్వర్యంలో కరెంటు ప్రభ ఏర్పాటు చేస్తూ రామచంద్ర యాదవ్‌ని ఆహ్వానించడం జరిగిందని, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని వారితో సమావేశం ఉంటుందని ఆయన తెలిపారు.

## సచివాలయంలో ఎంపిడిఓ ఆకస్మిక తనిఖీ



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దద్దవాడ గ్రామ సచివాలయాన్ని బుధవారం నాడు స్థానిక ఎంపీడీవో మస్తాన్వలి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని రికార్డులను పరిశీలించి సచివాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుతం ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వేలను ఎప్పటికప్పుడు పూర్తి చేసుకుంటూ, పై అధికారులకు సమాచారం ఇస్తూ, సమయాన్ని పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ కార్యక్రమాలను ముందుకు తీసుకపోవాలని తెలియజేశారు. ఫీల్డ్‌లో పనిచేసే సిబ్బంది స్థానిక డిడిఓకు సమాచారం అందించి మూమెంట్ రిజిస్టర్‌లో సమాచారాన్ని తెలియపరుస్తూ ఉండాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని సమస్యలపై సీఎంను కలసిన కందుల



పొదిలి,మేజర్‌న్యూస్: మార్కాపురం నియోజకవర్గంలోని పలు సమస్యలను శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. అసెంబ్లీ సందర్భంగా సీఎం చంద్రబాబును ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గంలోని సమస్యలను వివరించారు. ముఖ్యంగా మార్కాపురం, పొదిలి మున్సిపాలిటీలలో సిబ్బంది కొరత ఎక్కువగా ఉం దని చెప్పారు. ఆయా సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు.

## ఎమ్మార్వోకు బిజెపి నేతలు వినతి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఈనెల 4వ తేదీ వీరభద్ర స్వామి ఉత్సవం పైన విధ్వంసాన్ని ఖండించిన పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం గిద్దలూరు ఎమ్మార్వోను కలసి అన్నమయ్య జిల్లా రాయచోటిలో 1300 సంవత్సరాలు చరిత్ర కలిగిన శ్రీ వీరభద్ర స్వామి ఉత్సవంలో జరిగిన అల్లర్లలో ముస్లింల దాడిని ఖండిస్తూ ఆ ప్రాంత ఎస్సై ఉత్సవ భక్తులపై పెట్టిన అన్యాయ కేసులు వ్యతిరేకిస్తూ గిద్దలూరు ఎమ్మార్వోను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి జెవి నారాయణ మాట్లాడుతూ నిజనిజాలు తెలుసుకొని బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఇన్ఫోసిస్ ప్రగతి పాత్ టూ ఫ్యూచర్ కోహెూర్ట్-3కి క్విస్ విద్యార్థులు

### మూడు నెలల కోర్సు పూర్తి చేసిన ఆరుగురు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ ఇన్ఫోసిస్ నిర్వహిస్తున్న ఇన్ఫోసిస్ ప్రగతి పాథ్ టూ ఫ్యూచర్ కోహెూర్ట్-3 కార్యక్రమానికి క్విస్ ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థులు హాజరయ్యారు. క్విస్ ఇంజనీరింగ్ కాలేజిలో సీఎస్ఈ మూడోవ సంవత్సరం చదువుతున్న కొండా శ్రీ కావ్య, కొణిజేటి శ్రీ వైష్ణవి, బొగ్గవరపు ప్రణవి, మేడిశెట్టి వెంకట మన్విత, మద్దిరాల ప్రణీత, కాట్రగడ్డ సుప్రియ ఈ కోర్సుకు ఎంపికై మూడు నెలల పాటు శిక్షణ పొందారు. దేశవ్యాప్తంగా హైదరాబాద్ క్యాంపస్ లో450 మంది ఈ కార్యక్రమంలో పాల్గొనగా క్విస్ కళాశాల నుంచి ఈ ఆరుగురు ఎంపికయ్యారు. 18 ఏళ్లకు పైబడిన ఆడవారికి వివిధ అంశాల్లో నైపుణ్యం ఇచ్చేందుకు ఇన్ఫోసిస్ ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని చేపట్టింది. ఆన్ లైన్ ద్వారా 2.5 నెలలు వివిధ టాస్క్‌లు, ఆసైన్మెంట్లు పెట్టి, వాటిని సకాలంలో పూర్తి చేసిన వారికి చివరి వారం రోజులు హైదరాబాద్ లోని ఇన్ఫోసిస్ క్యాంపస్‌లో శిక్షణ అందించారు. క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి.హనుమంతరావు, సీఎస్ఈ హెచ్ వోడీ డాక్టర్ బుజ్జిబాబు అన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు క్విస్ యాజమాన్యానికి, తమ ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ప్రోగ్రామ్ తమకు ఎంతగానో ఉపయోగపడుతుందని,అనుమతించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## శిద్దా రాఘవరావుని పరామర్శించిన అన్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఒంగోలు టౌన్ నందు మాజి మంత్రి శిద్దా రాఘవరావు ఇటీవలకాలంలో శస్త్రచికిత్స చేయించుకొని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు శిద్దా రాఘవరావుని పరమర్శించారు.



## వాటర్ ఫ్రిజ్ బహుకరణ



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ సౌజన్యంతో చైర్మన్ శ్యామల కాశిరెడ్డి వెలిగండ్ల సచివాలయానికి పదివేల రూపాయల విలువగల వాటర్ ఫ్రిజ్‌ను బహుకరించారు. బుధవారం మండల పార్టీ టిడిపి అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా సచివాలయల సిబ్బందికి అందించారు. ఈ సందర్భంగా ముత్తి రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ చైర్‌పర్సన్ శ్యామల కాశిరెడ్డి సేవలు అభినందనీయమన్నారు. ఎంపీడీవో షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ సచివాలయానికి వివిధ పనుల కోసం వచ్చే ప్రజలకు వేసవికాలంలో మంచినీటి కోసం ఫ్రిజ్ ను ఏర్పాటుచేసిన శ్రీ శ్యామల కాశిరెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ ఎం.శివన్నారాయణ, వెలిగండ్ల, గోకులం పంచాయతీ కార్యదర్శులు శ్రావణ సంధ్య, రాజశేఖర్, వెటర్నరీ అసిస్టెంట్ పఠాన్ ఖాజా రహంతుల్లాలు పాల్గొన్నారు.

## టిఎం.రావు ఉన్నత పాఠశాలలో ఆరోగ్య సదస్సు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు టీఎం రావు హైస్కూల్లో బుధవారం విద్యా,ఆరోగ్య సదస్సు మాచర్ల వెంకటేశ్వరరావు సహకారంతో విద్యార్థులకు ఆరోగ్య విద్య విషయం లో సదస్సు జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు అందరికీ పౌష్టికాహారం పంపిణీ చేయడం విద్యా,ఆరోగ్య విషయాలలో అనేక సూచనలు సలహాలు సందేహనివృత్తి జరిగింది.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ధనుంజయ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందలూరి రామకోటేశ్వర రావు,పాఠశాల కోఆర్డినేటర్ చెన్నా వెంకట ఉమామహేశ్వరరావు, మురళీధర్రావు, సుబ్బారావు, కోటేశ్వరమ్మలు పాల్గొన్నారు.

## ఘనంగా వైసిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తాళ్లూరులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు తూము సుబ్బారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోశం మధుసూధన్ రెడ్డి జండా ఎగురవేసి వైఎస్ఆర్ విగ్రహా నికి పూలమాలవేసి కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్ర మంలో లొకిరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి, కో ఆప్షన్ కరిముల్లా బొదికురపాడు ఉప సర్పంచ్ పులి ప్రసాద్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంజి రెడ్డి, నాయకులు సంగు కొండ రెడ్డి, గుజ్జుల వెంకటేశ్వర రెడ్డి(గోల్డ్), మాజీ చైర్మన్ కటకంశెట్టి శ్రీనివాసరావు, బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, ఎస్‌సి సెల్ అధ్య క్షులు పూనూరి దేవదానం, గువ్వల శ్రీను, విష్ణు, వెంక్రటావు నాగేశ్వరావు, గుద్దేటి కృష్ణ రెడ్డి, షేక్ బచ్చ పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలి

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మోట్రావుల పాడు రెవెన్యూ పరిధిలోని గోపాలపురం గ్రామంలో సర్వే నెంబర్ 167/3లో 91 సెంట్ల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఆ భూమిని కాజేసేందుకు కొందరు అధికారులను మభ్యపెట్టి కైవసం చేసుకునేందుకు పావులు కదుపుతున్నారన్నారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని విలువైన ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి వినయ్‌కుమార్**



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలో పేదలకు అందలసిన రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయడం లేదని ఎంఆర్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి గర్నెపూడి వినయ్ కుమార్ ఆరోపించారు. బుధవారం యర్రగొండపాలెం పట్టణంలోని తహశిల్దార్ కార్యాలయానికి వచ్చిన ఎన్ఫోర్సుమెంట్ డీటి రాధాకృష్ణకు రేషన్ డీలర్లపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ యర్రగొండపాలెం పట్టణంలోని చైతన్య నగర్‌కు గత మూడు నెలలు నుంచి రేషన్ బండి రావడం లేదని తెలిపారు. డీలర్ల దగ్గరకు వెళ్లి బియ్యం ఇవ్వమని అడిగితే స్టాక్ అయిపోయాయని వెనుకకు పంపుతున్నారని చెప్పారు. దీంతో పేదలు అధిక ధరలు పెట్టి బియ్యం కొనుగోలు చేయలేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ పరిస్థితి మండలంలోని చాలా గ్రామాల్లో ఉన్నట్లు పేదలు చెబుతున్నట్లు వివరించారు. పేదలకు న్యాయంగా పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించడంలో గల అంతర్యమేమిటని ప్రశ్నించారు.ఇదే పరిస్థితి కొనసాగితే ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేయాల్సి వస్తుందని చెప్పారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటి రాధాకృష్ణ మాట్లాడుతూ విచారించి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు.

# పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు పెంచాలి: సిఐటియు



గిద్దలూరు, మేజర్‌న్యూస్ : ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ శానిటైజర్ (ఆయ) కార్మికుల సమస్యలపై ధర్నా చేసి అనంతరం గిద్దలూరు ఎమ్మార్వోకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు టీ.ఆవులయ్య, బి.నరసింహులు మాట్లాడుతూ 10 సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో శానిటేషన్ పాఠశాల పరిసరాలను పరిశుభ్రం ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న స్కూల్ శానిటైజర్లకు కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రాజకీయ వేధింపులు ఆపాలని, కార్మికుల కొందరికి పీఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని అన్నారు. నెలకు రూ.6వేలు తోటి కార్మికుల కుటుంబాలు బతకాలంటే ఇబ్బందిగా ఉంటుందని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు చెల్లించాలని అన్నారు. 2024 జనవరి నుండి మార్చి దాకా, పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలు చెల్లించాలని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో స్కూల్ శానిటైజర్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్‌కె షబీర, వై.రాధా, మేరీ, జహీరా, సీఐటీయూ నాయకులు డి.థామస్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నమోదు, సామాజిక తనిఖీ గ్రామసభలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని డిజిపేట, రేగులచెలక, అంబవరం కొత్తపల్లి రైతుసేవా కేంద్రాల్లో 2024-25 సంవత్సరానికి రబీసీజనుకు సంభందించి పంట నమోదు సామాజిక తనిఖీ గ్రామసభలు నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ రైతులు వేసిన ప్రతి పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించి వ్యవసాయ రెవెన్యూ అధికారులు సంయుక్తంగా పంటనమోదు చేసినట్లు అదేవిధంగా పంట నమోదు రైతుల వివరాలుకు సంబంధించి జాబితాలను రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించడం జరిగినట్లు రైతులు అభ్యంతరాలు ఏవైనా తప్పులు సవరణలు ఉంటే వ్యవసాయ సిబ్బందికి తెలపాలని అన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించి పంటలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ సంపత్ కుమార్, ఎంపిఇఓ పావలి శ్రీనివాసులు, వ్యవసాయ సిబ్బంది పి.అనూష, వి.చిరంజీవి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఆక్వా రంగంలో విప్లవాత్మక మార్పులు



నగరం, మేజర్ న్యూస్ : ఆక్వా రంగంలో మిళితమైన చేపలు, రొయ్యల పెంపకంలో నూతన పోకడలు, సెన్సార్లు, కృత్రిమ మేథ, డేటా సైన్స్‌లాంటి సాంకేతికతను ఉపయోగిస్తున్నందున భవిష్యత్‌లో విప్లవాత్మక మార్పులు చోటుచేసికొంటాయని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జువాలజీ, ఆక్వా కల్చర్ ప్రొఫెసర్ పివి. కృష్ణ అన్నారు. బుధవారం స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో వృక్ష, జంతుశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో జీవశాస్త్రంలో నూతన పోకడలు అనే అంశంపై జాతీయ సెమినార్ నిర్వహించారు. సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రొఫెసర్ పివి. కృష్ణ మాట్లాడుతూ ఆరోగ్య యాజమాన్య పద్ధతులు పాటించి నూతన పెంపక పద్ధతులతో ఆక్వారంగంలో ఆవిష్కరణలు సాధ్యమౌతాయన్నారు. మరో వక్త ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ శాఖ డాక్టర్ కె. కస్తూరి మాట్లాడుతూ జీవశాస్త్రంలో బయో ఇన్ఫర్మేటిక్స్ సమాచార సాంకేతికత కలయిక ద్వారా జీవ సంబంధమైన డేటాను సేకరించడం, నిల్వ చేయడం, విశ్లేషించడం, డిఎన్ఏ, జన్యువుల శ్రేణి గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి, డాక్టర్ జి. గిరిధర్, అకడమిక్ డైరెక్టర్ వి. వెంకటేశ్వరరావు, జూవాలజీ శాఖాధిపతి డాక్టర్ కె. సురేష్‌బాబు, బోటనీ శాఖాధిపతి పివి వెంకటనారాయణ, ఫిజిక్స్ శాఖాధిపతి డాక్టర్ పి. శ్రీనివాసరావు, ఐక్యుఎసీ కోఆర్డినేటర్ ఆర్. ప్రసన్నబాబు, అధ్యాపకులు బి. అనూరాధ, సుధీర్, హిమని, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌ను నిరోధించాల్సి ఉంది




రేపల్లె, మేజర్‌న్యూస్: ప్లాస్టిక్ ను వాడడం ద్వారా అనారోగ్యాలు అధికంగా వచ్చే అవకాశాలు ఉన్నాయని ఏబీఎన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టిసి రవిచంద్ర కుమార్ సూచించారు బుధవారం స్థానిక శ్రీ ఏ. బి. ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆన్ సింగల్ యూజ్ ప్లాస్టిక్ అనే అంశం మీద విద్యార్థిని విద్యార్థులకు అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతు ప్లాస్టిక్ ను కాలేజీ లోను తమ తమ ఇళ్లలోనూ వాడరాదని తెలిపారు. ఆంగ్ల అధ్యాపకులు కె. బాలగురవయ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లకు బదులుగా గుడ్డ సంచులను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఎమ్ దాసు మాట్లాడుతూ టీ కాఫీ హొటళ్ళలోనూ వారి ఇళ్ల వద్ద మొదటిగా ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేదించమని కోరారు.ఈ కార్యక్రమం లో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశం



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొద్దికూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలు బుధవారం జరిగాయి. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లోని సెకండరీ గ్రేడ్, సబ్జెక్టు ఉపాధ్యాయులకు సమావేశాలు జరిగాయి. సమావేశాలలో బోధనా పాఠ్యాంశాల గురించి, విద్యార్థుల ప్రగతి గురించి, పరీక్షల గురించి చర్చించడం జరిగింది. కార్యక్రమంలో క్లస్టర్ కాంప్లెక్స్ చైర్మన్ పీ.సుబ్బారావు, కన్వీనర్ కే.శేషు, సిఆర్‌పి పులి మారుతి, మండల ఎంఐ ఎస్ కోఆర్డినేటర్ వెంకాయమ్మ, శేషు, కరీం, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండల సాధారణ సర్వసభ్య సమావేశం



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండల సర్వసభ్య సమావేశం అధ్యక్షులు మత్తి దివాకర రత్న ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మండలంలో జరుగుతున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలపై డిపార్ట్మెంటులపై సమీక్ష 2025-26 సంవత్సరానికి తయారుచేసిన మండల అభివృద్ధి ప్రణాళికపై చర్చించి సభ్యులు ఆమోదం తెలిపారు. మండల అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ సుభాని మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, రుణాలు, మహిళలకు ఇస్తున్న కుట్టు శిక్ష కార్యక్రమం, ఆదరణ పథకం తదితర కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సమావేశంలో తాసిల్దార్ సిహెచ్ పద్మావతి, డి ఎల్ పి ఓ శ్రీనివాసన్, అన్ని శాఖల అధికారులు ఎంపీటీసీ మెంబర్లు పంచాయతీ సర్పంచులు కార్యదర్శులు పాల్గొన్నారు.

## కంప్యూటర్లు అందజేత



కర్లపాలెం, మేజర్‌న్యూస్: రైతులకు నాణ్యమైన ఎరువులు అందించడంతో పాటు విద్యార్థులు, ప్రజలకు ఉపయోగపడే విధంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని మన గ్రోమోర్ జోనల్ మార్కెటింగ్ మేనేజర్ బానుప్రకాష్ అన్నారు. కర్లపాలెం మండలం పెదగోల్లపాలెం గ్రామ హైస్కూల్ విద్యా ర్థులకు ఎన్ హెూన్సింగ్ ఎడ్యుకేషన్ ఎన్విరాన్మెంట్ కార్యక్రమంలో భాగంగా లక్ష రూపా యలు విలువచేసే రెండు కంప్యూటర్ లను మన గ్రోమోర్ ప్రతిని ధులు ప్రధానోపాధ్యాయులు పిట్టు మల్లిఖార్జున రెడ్డి కి అప్పగించారు. ఈ సందర్భంగా మల్లిఖార్జున రెడ్డి, బానుప్ర కాష్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమ ంలో మన గ్రోమోర్ ప్రతినిధులు మణి కంఠ, వికాస్,సతీష్,, ఉపాధ్యాయులు ఎం.నాగరా జు,మాధవి,అదంబి,సుజాత,రాహుల్ దేవ్ దత్త తదితరులు పాల్గొన్నారు.

## సందాని కుటుంబ సభ్యులను పరామర్శించిన కదిరి



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన షేక్ సందాని ఇటీవల గుండెపోటుతో అకాలమరణం చెందిన విషయం విదితమే. బుధవారం కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు సందాని గృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎక్కడ కనిపించినా బాబన్నా అంటూ ఎంతో ఆప్యాయంగా పలకరించేవాడని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. టీడీపీలో తన వెన్నంటే ఉండి తన విజయానికి విశేష కృషి చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ షేక్ జిలానీ, మాజీ కౌన్సిలర్స్ షేక్ ఫయాజ్, రహీమ్, బొట్టు శ్రీను, షరీఫ్, రహమాన్, బిసి సంఘం నాయకులు బత్తుల ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు

## వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి 14 వసంతాలు పూర్తి చేసుకొని 15వ వసంతానికి అడుగు పెడుతున్న సందర్భంగా బుధవారం ఈ వేడుకలు మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ ఆధ్వర్యంలో చేపట్టారు. తొలుత మాజీ స్వర్గీయ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. భారీగా కేక్ కట్ చేసి పార్టీ నుంచి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిన్నిక శ్రీనివాసులు, జరుగుమల్లి గ్రామ యువనేత డి.అనిల్ కుమార్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కె.పున్నారావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు చేపట్టారు. రాబోయే రోజుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం రావడం ఖాయం అంటూ మరోసారి గుర్తు చేశారు.

## పెద్దబొమ్మలాపురం, చిన్నగుడిపాడు గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద బొమ్మలాపురం, చిన్నగుడిపాడు గ్రామలలో వ్యవసాయశాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్‌లాల్ నాయక్ పాల్గొని వ్యవసాయ శాఖ ద్వారా అమలువుతున్న ఈ పంట నమోదు, వ్యవసాయ యంత్రికరణ, రైతు విశిష్ఠ నమోదు సంఖ్య, పియంఎఫ్‌బివై పిఎం కిసాన్ మట్టి నమూనా సేకరణ, భూసారా పరీక్ష వలన ఉపయోగాలు గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విహెచ్ఏ నీలా నాయక్, విఏఏ హరిజన నాయక్, రైతులు పాల్గొన్నారు.

# పని వత్తిడి తగ్గించాలి

**ఎంపిడివోకు పంచాయతీ కార్యదర్శులు వినతి**



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: వివిధ రకాల సర్వేలు ప్రభుత్వం నిర్దేశిత కార్యక్రమాలు అమలు చేస్తూ సెలవు దినాలు పండుగ దినాలు కూడా విధులు చేపట్టడం చాలా ఇబ్బందికరంగా ఉందని దీనివల్ల ఆరోగ్యం సహకరించడం లేదని గ్రామపంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో ఎంవి రమణ మూర్తికు పని ఒత్తిడి తగ్గించాలంటూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామపంచాయతీ కార్యదర్శులు విధులలో పని భారం ఎక్కువగా ఉన్నందు వల్ల పరిమాణం తగ్గించాలంటూ పండగ సందర్భాలు కూడా కనీసం కుటుంబ సభ్యులతో గడపలేక అనారోగ్యానికి పాలవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా చేయడం వల్ల విద్యుత్ చేయలేకపోతున్నామని మానసిక ఒత్తిడితో నలిగిపోతున్నామని ఈ సందర్భంగా ఆవేదనతో తమ బాధను వినిపించుకున్నారు. ఆరోగ్యం బాగుంటే ఎప్పుడైనా ఎక్కడైనా పని చేసుకోవచ్చని అంతే తప్ప పని భారం ఎక్కువైతే చివరకు అనారోగ్యంకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని మరోసారి ఆవేదనతో ఎంపీడీవోకు తెలియ పరిచారు. ఈ వినతిపత్రం అందజేసే వాళ్ళలో అశోక్ కిషోర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. స్పందించిన ఎంపీడీవో మాట్లాడుతూ ఈ విషయాన్ని జిల్లా అధికారి దృష్టి తీసుకెళ్తామని పని ఒత్తిడి తగ్గించేందుకు అధికారులతో మాట్లాడతానని ఆయన చెప్పారు.

## సచివాలయాన్ని సందర్శించిన డిఎల్‌డిఓ శ్రీనివాసరెడ్డి

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రం అయిన తర్లుపాడు గ్రామ సచివాలయాన్ని డిఎల్ డిఓ కళ్లి శ్రీనివాసరెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. సచివాలయంలో ఉన్న ఏయన్ఎం, ఆశ వర్కర్స్‌ని టీకాలు వేస్తున్నారా ఎంతమందికి వేశారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో సచివాలయ సిబ్బంది చేపడుతున్న పి 4 సర్వే, యంఎస్‌యంఈ, వర్క్ ఫ్రమ్ హోమ్, డెత్ సిటిజన్ సర్వే చేస్తున్న సిబ్బంది వద్దకు డియల్ డిఓ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీ ఓ చక్రపాణి ప్రసాద్, ఇంచార్జీ ఈపిఓఆర్డీ సుభాకర్ సచివాలయ సిబ్బంది చేపడుతున్న సర్వేని దగ్గర ఉండి పర్యవేక్షించారు. పి 4, యంఎస్‌యం ఈసర్వే రిపోర్ట్ పూర్తిచేయాలనీ సిబ్బందికి తెలిపారు. తర్లుపాడు సచివాలయం సిబ్బంది కొరత ఉందని వెల్ఫేర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, మహిళ కానిస్టేబుల్, డిజిటల్ అసిస్టెంట్ నలుగురు మాత్రమే సర్వే చేయాలంటే పెద్ద పంచాయితీ జనాభా పరంగా కూడా పెద్దది అవడంతో కొరత సిబ్బందితో సర్వే చేయటం భారంగా ఉందని అధికారి దృష్టికి తీసుకెళ్లారు. డియల్‌డిఓ స్పందించి పక్క సచివాల యంలో ఉన్న సిబ్బంది నలుగురిని కేటాయించాలని ఎంపీడీఓకి తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది రమణారెడ్డి, సుధీర్, దుర్గాభవాని, మాధవి పాల్గొన్నారు.

## మహిళా ఐక్య ఉద్యమాలు ఉధృతం చేద్దాం

**ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: మహిళా ఐక్య ఉద్యమాలు ఉధృతం చేద్దామని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపు ఇచ్చారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక ఐద్వా జిల్లా కార్యాలయం యల్.బి.జిబ భవన్ వద్ద సీనియర్ నాయకురాలు వై. అంజనిదేవి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ 1981 మార్చి 10,11, 12 తేదీల్లో మద్రాసులో ఐద్వా మొదటి మహాసభ జరిగిందన్నారు. అప్పటి వరకు వివిధ రాష్ట్రాల్లో వివిధ రకాల పేర్లతో వున్న మహిళా సంఘాలను ఆ మహాసభలో దేశవ్యాప్తంగా ఒకే సంఘం ఉండాలని తీర్మానించారు. ఆవిధంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఏర్పడిందని అన్నారు. నాటి నుండి దేశవ్యాప్తంగా స్త్రీ పురుష సమానత్వం కోసం మహిళా హక్కుల సాధన కోసం మహిళా సమస్యల మీద నిరంతరం పోరాడుతూ ఉందని, మహిళా చట్టాల అమలు కోసం అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నదని అన్నారు. మనువాద భావజాలాన్ని నెత్తికెత్తుకున్న పాలకులు మహిళలను వంటింటికే పరిమితం చేసి సనాతన ధర్మాన్ని ముందుకు తెస్తూ ఉన్నారని ఈ భావజాలానికి వ్యతిరేకంగా మహిళలందరూ ఐక్యంగా పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాళ్ళు యస్.కె నాగూర్ బి, బి. రాజ్యలక్ష్మి, జి.ఆదిలక్ష్మి, కె.రాజేశ్వరి, బి.పెద్దగోవిందమ్మ ఎస్. ఇంద్రజ్యోతి పాల్గొన్నారు.

## మరణించిన డిపిఓ సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటాం: ఎస్పీ




ఒంగోలు, మేజర్‌న్యూస్ : మరణించిన డిపిఓ సిబ్బంది కుటుంబాలకు పోలీసు శాఖ అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తూ 17.08.2024న అనారోగ్యంతో మరణించిన కీర్తి శేషులు ఓ.సత్యం భార్య రజిని ప్రియకి బ్యాంకు ఆఫ్ బరోడా వారు పోలీస్ శాలరీ ప్యాకేజ్ పథకం కింద అందించిన రూ.5,00,000 చెక్కును బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, డీపీఓ పి సెక్షన్ సూపెరింటెంట్ యాస్మిన్ భాను, బ్యాంకు ఆఫ్ బరోడా రీజినల్ మేనేజర్ కె. కిరణ్ రెడ్డి, ఆర్‌బిడిఎం డి.అశోక్ కుమార్, మార్కాపురం బ్రాంచ్ మేనేజర్ పి. వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఉత్తమ యాజమాన్య పద్ధతులపై అవగాహన

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఆలకూరపాడు గ్రామంలో బుధవారం ఒంగోలు పొగాకు బోర్డు ప్రాంతీయ కార్యాలయం, టంగుటూరు పొగాకు బోర్డు ఆధ్వర్యంలో పొగాకు రైతులకు ఉత్తమ యాజమాన్యం పద్ధతులపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు పొగాకు బోర్డు ప్రాంతీయ అధికారి లక్ష్మణరావు మాట్లాడుతూ పొగాకు పొలాలు, క్యూరింగ్ గ్రేడింగ్‌లో తగు సూచనలు, జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు వేలం నిర్వహణ అధికారి అట్లూరి శ్రీనివాసరావు, ఐటిసి శాస్త్రవేత్త డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, క్రాప్ డెవలప్మెంట్ మేనేజర్ బి.రవి, పొగాకు బోర్డు క్షేత్ర సహాయ సిబ్బంది జి.ఉపేంద్ర, మండలంలోని పలు గ్రామాలు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్సీపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అవినీతి రహిత ప్రజాసేవ పాలకుడు గిద్దలూరు మాజీ శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గ వైకాపా ఇన్చార్జి అన్నా రాంబాబు ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ ఉత్సవాలు ఘనంగా మార్కాపురం పట్టణంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి పెద్దపీట

**మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య**



దర్శి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీలో సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అన్నారు. మున్సిపల్ పరిధిలోని 13, 14వ వార్డుల్లో పర్యటించారు. మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ఏర్పాటు చేసిన మంచినీటి పైప్ లైన్లను పరిశీలించారు. చైర్మన్ అలాగే మరి కొన్నిచోట్ల సిసి రోడ్లు సైడ్ కాలువలు ఏర్పాటు చేసే విధంగా అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ శ్రీనివాస్, వర్క్ ఇన్స్పెక్టర్ దేవ, 13 వార్డు కౌన్సిలర్ బత్తుల తిరుపతయ్య, 14 వార్డు కౌన్సిలర్ రామగిరి తదితరులు పాల్గొన్నారు.

## వద్దినేనివారిపాలెంలో 'పొలం పిలుస్తుంది'

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వద్దినేనివారిపాలెం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అధికార సూచనల ద్వారా మేలైన సాగు పద్ధతుల ద్వారా పండించిన కందులను పరిశీలించి తగు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ పాల్గొన్నారు.

# యువతకు జగన్ తీరని ద్రోహం

**ఐదేళ్ల పాలనలో ఉద్యోగాల ఊసేలేదు**

**రూ.4,271 కోట్లు మేర ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు**

**తాను పెట్టిన బకాయిలకు తానే ధర్నాలకు పిలుపు సిగ్గుచేటు**

**యర్రగొండపాలెం ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు**



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్ : ఐదేళ్ల వైసిపి పాలనలో యువతను జగన్ నట్టేట ముంచాడని నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ ఎరిక్షన్ బాబు విమర్శించారు. బుధవారం వైసిపి పెట్టిన యువత పోరు నిరసన కార్యక్రమంలో ఎరిక్షన్ మండిపడ్డారు. గత ఐదేళ్లు అధికారం వెలగబెట్టిన జగన్ సకాలంలో ఫీజు రీయంబర్స్‌మెంట్ చెల్లించకుండా రూ.4,271 కోట్లు బకాయిలు పెట్టి నేడు దానిమీద నిరసనలకు పిలుపునివ్వటం సిగ్గు చేటు అన్నారు. జగన్‌పెట్టిన బకాయిలు ఫీజు బకాయిలు ఇప్పటికే మా ప్రభుత్వం రూ. 700 కోట్లు చెల్లించింది. నా ఎస్సీలు అంటూనే జగన్ ఎస్సీ విద్యార్థులకు రూ. 300 కోట్లు బకాయిలు పెట్టారు. అవి మా ప్రభుత్వం చెల్లించింది. కానీ జగన్ మాత్రం ఏమీ ఎరుగనట్టు ధర్నాలకు పిలుపునివ్వడం చూసి ప్రజలు చీత్కరించుకుంటున్నారు. ఉద్యోగాలివ్వకుండా యువతను మోసం చేసింది జగన్ కాదా...? మెగా డీఎస్సీ అన్న జగన్ ఐదేళ్ల ఏళ్లలో కనీసం ఒక్క టీచర్ పోస్టు అయినా భర్తీ చేశారా...? ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అని ఐదేళ్ళులో ఎన్ని జాబ్ క్యాలెండర్లు ఇచ్చారో జగన్ సమాధానం చెప్పాలి అన్నారు. కమీషన్ల కోసం రాష్ట్రంలో కంపెనీలు తరిమేసి యువతకు ఉన్న ఉపాధి లేకుండా చేసింది జగన్ అని విమర్శించారు. ఇవన్నీ ప్రజలు మర్చిపోయారనుకుంటున్నారా...? ప్రజలు బుద్ది చెప్పినా తీరు మార్చుకోకుండా జగన్ ఆడుతున్న నాటకాల్ని ప్రజలు చీత్కరించు కుంటున్నారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో ప్రతిపక్షాలకు కనీసం నిరసన తెలిపే హక్కు కూడా ఎరిక్షన్ సూచించారు.







# సింగరకొండ తిరునాళ్లు జ్యోతి ప్రజ్వలన

**గజవాహన సేవలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ - స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పణ**

అద్దంకి, మేజర్‌న్యూస్: శింగరకొండ వార్షిక తిరునాళ్లు సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించి జ్యోతి ప్రజ్వలనకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు. ఆలయానికి వచ్చిన మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు వేదపండితులు, అర్చకులు, సహాయ కమిషనర్ తిమ్మానాయుడు ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం లభించింది. సాంప్రదాయ దుస్తులు ధరించిన మంత్రి ధ్వజస్తంభం వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం తలపై పట్టు వస్త్రాలతో మంత్రి గొట్టిపాటి రవికుమార్, పూర్ణకుంభంతో అర్చకులు ఆలయ ప్రదక్షిణ అనంతరం స్వామి వారి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి పూర్తిస్థాయి బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. అనంతరం తొలిరోజు కార్యక్రమాల్లో భాగంగా జరిగిన గజవాహన సేవలో మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో పాటు అధికారులు, ఔత్సాహికులు స్వామివారి రథం లాగి భక్తులను ఉత్సాహపరిచారు.

**మే 19న కుంభాభిషేకం: మంత్రి గొట్టిపాటి**

శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ రాతి ముఖమండపం, గర్భాలయ పునఃప్రారంభం మే 19వ తేదీ జరుగుతుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రకటించారు. శృంగేరీ పీఠాధిపతుల సమక్షంలో వేడుకలు జరుగుతాయన్నారు. వార్షిక తిరుణాళ్ల జ్యోతిప్రజ్వలనకు హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం, తితిదే, దాతల సహకారంతో నిర్మించిన రాతి ముఖమండపం కుంభాభిషేకాన్ని భారీఎత్తున నిర్వహించాలని సూచించారు. ఆలయ సహాయ కమిషనర్ ఎం.తిమ్మానాయుడు, వేదపండితులు వంగల హరిశంకరావధాని స్థానిక సమస్యలను వివరించారు. గర్భాలయం, ముఖమండపం రాతితో నిర్మించినందున ప్రాకారాలు, రాజగోపురాలను కూడా రాతితోనే నిర్మించాలని హరిశంకరావధాని సూచించారు. 99 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహం సమీపంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, తక్షణం బైపాస్ నిర్మాణం కోరారు. దేవాలయం వెనుక సిమెంటు రోడ్డు నిర్మాణం, కొండపై అతిథిగృహం, భక్తులు వేచి ఉండే గదులు, చెరువులో పర్యాటకంగా అభివృద్ధి చేసే చర్యలు చేపట్టాలని కోరారు. దీనికి మంత్రి స్పందిస్తూ పర్యాటకంగా చెరువును అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నానన్నారు. అసెంబ్లీ సమవేశాలు ముగిసిన తరువాత అధికారుల సమక్షంలో క్షేత్రం అభివృద్ధి గురించి సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు.



## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా ఆదేశించారు. మార్కెట్లు, దుకాణాల వద్ద ఇందుకు అవసరమైన ప్రత్యామ్నాయాలు కల్పించాలని చెప్పారు. బుధవారం అమరావతి సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర, ఈ నెలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగే కలెక్టర్ల కాన్ఫరెన్స్, పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ, ప్రభుత్వ సేవలు ప్రజలకు సమర్ధంగా అందిచడం, పి-4 సర్వేపై ఆయన సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టరు ఆర్. గోపాలకృష్ణతో కలిసి తన క్యాంప్ కార్యాలయం నుంచి కలెక్టరు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. సిఎస్ సమీక్ష అనంతరం ఆయా అంశాలపై అధికారులో కలెక్టరు చర్చించారు. ప్రతి నెలా మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల 15వ తేదీన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని సమర్ధంగా నిషేధించాలనే ఇతి వృత్తంతో ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వం అదేశించిందన్నారు. ఈ సమవేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ బాలశంకరరావు, సిపివో డి. వెంకటేశ్వర్లు, జెడ్పీ సిఈవో చిరంజీవి, డిఎంహెచ్‌వో టి. వెంకటేశ్వర్లు, డిసిహెచ్‌ఎస్ సూరిబాబు, డిపివో జీ. వెంకటనాయుడు, డిఆర్‌డిఏ పిడి నారాయణ, డ్వామా ఏపిడి వండర్ మాన్, సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్ బాష, విద్య, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల ప్రణాళికబద్ధ ప్రగతికి శ్రీకారం

**నైపుణ్యాల అభివృద్ధిపై ప్రత్యేక శిక్షణ ఇస్తామన్న రాష్ట్ర ప్రణాళికాశాఖ ఏపీఎస్‌డిపిఎస్ అధికారి శ్రీమంత సాయి**



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉద్యోగుల సంస్థాగత నిర్మాణం, నైపుణ్యాల అభివృద్ధిపై ప్రత్యేక శిక్షణలు ఇస్తున్నామని రాష్ట్ర ప్రణాళికాశాఖ ఏపీఎస్‌డిపిఎస్ అధికారి శ్రీమంత సాయి తెలిపారు. ఐజిఓటి కర్మయోగి డిజిటల్ శిక్షణ తరగతులు జిల్లా ప్రణాళిక శాఖ ద్వారా స్థానిక కలెక్టరేట్ ఆవరణలో బుధవారం జరిగాయి. ఐజిఓటి కర్మయోగి వెబ్ పోర్టల్ నుంచి ఆన్ లైన్ ద్వారా డిజిటల్ శిక్షణా తరగతులు ప్రభుత్వం ఇస్తుందని శ్రీమంత సాయి చెప్పారు. ప్రథమంగా అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, డివిజన్, మండల స్థాయి అధికారులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. మారుతున్న కాలానుగుణంగా ప్రభుత్వ ఉద్యోగులు నవీకరణ పొందడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విధివిధానాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటికి అనుగుణంగా ఉద్యోగులు పనిచేయాల్సి ఉందన్నారు. అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐజిఓటి కర్మయోగి వెబ్ పోర్టల్‌కు రాష్ట్ర ప్రభుత్వం అనుసంధానమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ ప్రక్రియ రాష్ట్రమంతా ప్రారంభమైందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో సిఎఫ్‌ఎంఎస్‌ఐడి ఉన్న ప్రతి ఉద్యోగికి శిక్షణ అవసరమన్నారు. ఈనెల 20వ తేదీలోగా వెబ్‌పోర్టల్ నుంచి ఆన్‌లైన్ ద్వారా డిజిటల్ శిక్షణ పొందాలన్నారు. ఈ శిక్షణలకు సిఎఫ్‌ఎంఎస్‌ఐడిని అనుసంధానిస్తున్న నేపథ్యంలో విధిగా శిక్షణ పొందాల్సి ఉందన్నారు. హార్ట్ ఇన్ గవర్నెన్స్, కోడ్ ఆఫ్ కాండాక్ట్ ఫర్ గవర్నమెంట్ ఎంప్లాయిస్, ఓరియంటేషన్ మాడ్యూల్ ఆన్ మిషన్ లైఫ్ అనే మూడు డిజిటల్ శిక్షణలనే ఉద్యోగి పనితీరును ప్రామాణికంగా చేసుకుంటుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు విధులు నిర్వహించినంతకాలం ఈ మూడు శిక్షణల ఆధారంగానే సంస్థాగత నిర్మాణం జరుగుతుందన్నారు. ఒక్కొక్క శిక్షణ కేవలం 18 నిమిషాలు మాత్రమే ఉంటుందని చెప్పారు. శిక్షణ తదుపరి ఆన్‌లైన్‌లో వచ్చే ప్రశ్నావళికి సరైన సమాధానాలు ఇవ్వాల్సి ఉందన్నారు. ఉద్యోగుల నైపుణ్యాలకు మెరుగులు పెట్టడానికే 856 శిక్షణ కోర్సులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఉద్యోగులంతా సద్వినియోగం చేసుకునేలా అధికారులు క్షేత్రస్థాయిలో శిక్షణలు ఇవ్వాల్సి ఉందన్నారు. సమీకృత ఆన్ లైన్ డిజిటల్ శిక్షణలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ శాఖల్లో కార్యాలయాల్లో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని జిల్లా ప్రణాళిక అధికారి కె.శ్రీనివాసరావు తెలిపారు. ప్రతివారం ఆన్ లైన్ డిజిటల్ శిక్షణ తరగతులు ఆన్ లైన్ లో నవీకరణ పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అధికారులు ఈ విషయాన్ని గుర్తించి ఉద్యోగులందరికీ అవగాహన కల్పించాలన్నారు. సందేహాలకు ఎస్.హరినాథ్ 96521 71785, వి.సృజన 90634 94729 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ఉద్యోగులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎండివోలు తమ పరిధిలోని ఉద్యోగులందరికీ శిక్షణలు ఇవ్వాలని సూచించారు. ఈ శిక్షణలో ప్రణాళికాశాఖ ఏపీఎస్ డిపిఎస్ అధికారి జ్ఞానం, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి: ఎస్పీ దామోదర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేసి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చూడాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నేరసమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించి త్వరితగతిన పరిష్కరించాలని, ప్రాపర్టీ నేరాల కట్టడి, నిందితులు గుర్తింపు, రికవరీకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దొంగ సొత్తు రికవరీ చేయాలని, అనుమానితుల వ్యక్తులను ఫింగర్ ప్రింట్ మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ ద్వారా ఫింగర్ ప్రింట్ సేకరించి తనిఖీ చేయాలన్నారు. మహిళలపై జరిగే నేరాలు, పోక్సో కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేసి భాదితులకు న్యాయం చేకుర్చాలి. పోలీస్ స్టేషన్ల పరిధిలో చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా (డ్రోన్ కెమెరాలతో) పెట్టి కట్టడి చేయాలన్నారు.

**ప్రతిభ కనబర్చిన పోలీసులకు ప్రశంసా పత్రాలు**



ముండ్లమూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వేమపాడు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా నలుగురు వ్యక్తుల వద్ద నాలుగు కేజీల గంజాయి గుర్తించి వారిని అరెస్టు, 72 ట్రాన్స్ఫారం దొంగతనం కేసులోని ఆరుగురు ముద్దాయిలను అరెస్టు చేయడం లో ప్రతిభ కనబరిచిన దర్శి సీఐ వై రామారావు, ముండ్ల మూరు ఎస్సై నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర రావు, కానిస్టేబుల్ మహేష్, మరియాబాబు, కిరణ మహేష్, హోంగార్డులు ఖాసీం, ఖాసి రాజులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి వారికి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ నేర సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డిఎస్పీలు శ్రీనివాసరావు, లక్ష్మి నారాయణ, సాయి ఈశ్వర్ యశ్వంత్, నాగరాజు, ఎస్‌బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, డిసిఆర్‌బి సీఐ దేవ ప్రభాకర్, ఐటి కోర్ సీఐ సూర్యనారాయణ, సీఐలు, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థుల సన్నాహక సమావేశం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1980-81 నుండి 90-91వ సంవత్సరం వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులకు సంభందించి సన్నాహక సమావేశం బుధవారం పాఠశాల ఆవరణలో జరిగినది. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థుల సమ్మేళన సమావేశం నిర్వహణ, పాఠశాల అభివృద్ధికి చేయవలసిన పనుల వివరాలు, నిధులు సేకరణ తదితర అంశాలపై పూర్వవిద్యార్థుల సమ్మేళనం ప్రతినిధులు చర్చించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో సమావేశం నిర్వహించి పాఠశాలకు అత్యవసరమైన వసతులు సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ పూర్వవిద్యార్థులను సంప్రదించి సమావేశం భారీగా జరపడానికి తగిన నిర్ణయం తీసుకుని ప్రకటించనున్నట్లు పూర్వవిద్యార్థుల ప్రతినిధులు తెలిపారు. ఈ సమావేశంలో గ్రంధి హేమసుందరం, యం.చైతన్యరెడ్డి, ఇండ్ల ప్రసాద్, టి.యల్.నారాయణ, యస్.పీరయ్య నాయుడు, పాలిశెట్టి సత్యం, పెరుగు శ్రీను, దరిశి చినకాశయ్య, చావా శ్రీనివాసులు, రత్నం తదితరులు ఉన్నారు.

## పాలేరుపై చప్టా నిర్మించాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: సిపిఎం పార్టీ చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలో బుధవారం మండల పరిధిలోని చింతలపాలెం, రామనాథపురం గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రెండు గ్రామాల మధ్య ఉన్న పాలేరుపై చప్టా లేనందున రోడ్డు వేయనందున చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆ రెండు గ్రామాల ప్రజలు సిపిఎం బృందం దృష్టికి తీసుకువెళ్లారు. అయితే ఇది ఈ బృందానికి చెప్తా నిర్మించాల్సిన ప్రాంతాన్ని గుంతలు పడి ఇసుకతో ఉన్న రోడ్డుని చూపించి రాకపోగా చాలా ఇబ్బంది పడుతున్నామని ఆ రెండు గ్రామాల ప్రజలు ఆవేదనతో వ్యక్తం చేశారు. అలాగే రామనాథపురం గ్రామాల్లో రోడ్డుకి ఒకవైపు నందనవనం పంచాయతీలో రెండవ వైపు పలుకూరు పంచాయతీలో ఉండటం మాకు చాలా ఇబ్బందికరంగా ఉందని ఆ గ్రామ ప్రజలు సిపిఎం పార్టీ నాయకులకు వివరించారు. ఈ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని సిపిఎం మండల అధ్యక్షుడు వి.మోజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి.శ్రీనివాసులు, టి.రాము, తానికొండ నారాయణరావు, తన్నీరు సుబ్బారావు, దావులూరి కృష్ణ పాల్గొన్నారు.

## 14న ఎపిటీఎఫ్ విద్యా సదస్సును జయప్రదం చేయండి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ ఉపాధ్యాయుల పాత్ర అనే అంశంపై ఈనెల 14వతేది శుక్రవారం ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్(ఎపిటీఎఫ్) ఆధ్వర్యంలో జిల్లాలోని గిద్దలూరు పట్టణంలో నిర్వహించనున్న విద్యాసదస్సును జయప్రదం చేయాలని ఎపిటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు తోట శ్రీనివాసులు, జె.యస్.ఆనందబాబు, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలు సవాళ్ళను పాఠశాలల పరిరక్షణకు ఉపాధ్యాయులు నిర్వహించవలసిన పాత్ర అదేవిధంగా ఎపిటీఎఫ్ అందించిన ఉద్యమస్ఫూర్తి, ఉద్యమ చరిత్రను తెలియజేసీ ఉపాధ్యాయులను పాఠశాలల పరిరక్షణకు చైతన్యపరిచేలా విద్యాసదస్సు జరుగుతున్నట్లు కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గిద్దలూరు ఎపిటీఎఫ్ విద్యాసదస్సును విజయవంతం చేయడానికి ఎపిటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరుతున్నట్లు మండల ఎపిటీఎఫ్ కార్యవర్గం కమిటీ తెలిపింది.

# వైసీపీకి ప్రజల ఆదరణ ఎప్పుడూ ఉంటుంది: గణేష్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజల ఆధార అభిమానాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడు ఉంటాయని రేపల్లె నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ అన్నారు. బుధవారం గుళ్ళ పల్లి లోని ఈ ఎస్ ఆర్ మెమోరియల్ హాస్పటల్లో వైసిపి 15వ దినోత్సవం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు మధ్య వైసీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వారించిన వినకుండా ఓదార్పు యాత్ర చేపట్టి దేశాన్ని శాసించిన సోనియా గాంధీ మాటను ధిక్కరించి తండ్రి ఆశయ సాధన కోసం పార్టీని స్థాపించిన మేరు నగధీరుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. నేరాలు ఆరోపించి జైలులో వేసినా బెదరకుండా ప్రజా శ్రేయస్సు కోసం పార్టీని నడిపిన గొప్ప నాయకుడు జగనని అన్నారు. స్థాపించిన తొలినాల్లలో అధికారం దక్కనప్పటికీ ప్రజా పక్షాన తన గళం వినిపిస్తూనే వచ్చారన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు మతి దివాకర రత్న ప్రసాద్ మాట్లాడుతూ పార్టీ నాయకులంతా మొక్కవోని దీక్షతో సంఘటితంగా పోరాడి జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిని చేసేదాకా విశ్రమించోద్దన్నారు. ఆయన స్థాపించిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల గుండెల్లో ఉన్నాయని వాటిని ఇప్పుడు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దుండి వెంకటరామిరెడ్డి, చీమట బాలాజీ, రేపల్లె పట్టణ మహిళా అధ్యక్షురాలు ఉమారాణి, నగరం మండల మహిళా అధ్యక్షురాలు అమూల్య, పార్టీ నాయకులు పులిగడ్డ శ్రీనివాసరావు, విద్యార్థి విభాగం నాయకుడు వసీం, కాశీ ప్రభాకర్, లక్ష్మణ్, పాపారావు, గాలిమోటు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో కనిపించని వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మాదేరాజ్యం అంతా మాఇష్టం అని స్వార్థపూరితంగా వ్యవహరించి వివిధహోదాల్లో పదవులు, కాంట్రాక్టులు అనుభవించి అధికారం కోల్పోయిన తరువాత ఇవేమీ మాకుపట్టవంటూ వైసిపి అధిష్ఠానం ఆదేశాలను పట్టించుకోకుండా కనీసం పార్టీ కార్యక్రమాలు చేపట్టలేని స్థితిలో మండలంలో వైసిపి పరిస్థితి నెలకొన్నది. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా, నియోజకవర్గ స్థాయిలో వైసిపి ఆవిర్భావం దినోత్సవం వేడుకలను ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించగా మండలకేంద్రమైన సి.ఎస్.పురం సహా మండలంలోని గ్రామాల్లో వైసిపి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహించిన దాఖలాలు లేవు. సి.ఎస్.పురం లోని మండల వైసిపి కార్యాలయం ఉన్నప్పటికీ కనీసం వైసిపి క్యాడర్ అటువైపు చూసిన దాఖలాలు లేవు.మండలంలో వైసిపికి ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు బలంగా ఉన్నప్పటికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కేక్ కటింగ్ వంటి కార్యక్రమాలు చేపట్టకుండా ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు నిర్లక్ష్యంగా వ్యవహరిండంపై మండలంలో వైసీపీ క్యాడర్ ఉందా లేదా అని పలువురు వైసిపి మద్దతుదారులు గుసగుసలాడుతున్నారు. అంతేకాకుండా ఎన్నికల అనంతరం అధికారం కోల్పోయిన తరువాత పార్టీపరంగా నామమాత్రంగా కార్యక్రమాలు నిర్వహించారే తప్ప ఆర్భాటంగా నిర్వహించలేదు. ఇప్పటికైనా రాబోవు స్థానికసంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వైసీపీ అధిష్ఠానం, జిల్లా, నియోజకవర్గ నాయకత్వం పార్టీపెద్దలు మండలంపై ప్రత్యేకదృష్టి పెట్టి గ్రూపులు, వర్గాలు లేకుండా సమన్వయంతో వైసీపీని బలోపేతం చేసేలా కలిసికట్టుగా పార్టీకార్యక్రమాలు చేపట్టేవిధంగా నియోజకవర్గ ఇంచార్జి, నాయకులు దృష్టిపెట్టాలని పలువురు వైసీపీ అభిమానులు కోరుతున్నారు.

# అర్ధనగ్న ప్రదర్శనను విజయవంతం చేయండి



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ఫిబ్రవరి 28న ప్రవేశపెట్టిన బడ్జెట్లో చేనేత రంగానికి జరిగిన తీవ్ర అన్యాయాన్ని నిరసిస్తూ ఈనెల 17న ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో అర్ధనగ్న ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ తెలిపారు.భట్టిప్రోలు లోని చేనేత కార్మిక సంఘం కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులకు బడ్జెట్లో 2 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని బాలాజీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు చేనేత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఆయన కోరారు.చేనేతలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును ఇస్తామని,చేనేత వస్త్రాలపై విధించిన జీఎస్టీని తొలగిస్తామని ఇచ్చిన హామీ నేటి వరకు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన ఆరోపించారు.గత వైసిపి ప్రభుత్వం చేనేతకు రూ 200 కోట్లు కేటాయిస్తే తాము అధికారంలోకి వస్తే అంతకన్నా మెరుగైన కేటాయింపులు చేస్తామని వాగ్దానం చేసిన కూటమి నేతలు బడ్జెట్లో రూ 138 కోట్లు మాత్రమే కేటాయించి చేనేత కార్మికులు మోసం చేశారని బాలాజీ ఆరోపించారు.ఎప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ని సవరించి చేనేతకు రెండువేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.సహకార సంఘాలకు గత ఏడు సంవత్సరాలుగా పాలక వర్గ ఎన్నికలు నిర్వహించకుండా పర్సన్ ఇన్ చార్జీలను నియమిస్తూ ఆరు మాసాలకొక్కసారి రెన్యూవల్ చేస్తూ సంఘాలను నిర్వీర్యం చేస్తున్నారని బాలాజీ ఆగ్రహం వ్యక్తం చేశారు.సహకార సంఘాలకు ప్రభుత్వం చెల్లించవలసిన రూ 172 కోట్లు చెల్లించాలని,200 యూనిట్ల ఉచిత విద్యుత్తును అమలు చేయాలని,సహకార సంఘాలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని,బడ్జెట్ ను సవరించి రూ.2 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17న అన్ని జిల్లాలో నిర్వహించతలపెట్టిన అర్ధనగ్న ప్రదర్శనల్లో చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బాలాజీ కోరారు.ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘం నాయకులు కొడాలి రామ కోట్టేశ్వరరావు,కె. వీరమోహనరావు,ఎఐటియుసి నాయకులు బండారు శ్రీనివాసరావు,వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## రేపటి నుంచి పిరమిడ్ ఉచిత ధ్యాన తరగతులు



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపటి నుండి పిరమిడ్ ఉచిత ధ్యాన తరగతులు ఏప్రిల్ 24 వ తేది వరకు ఉచిత ధ్యాన అంగతులు నిర్వహించ బడుచున్నవని పిరమిడ్ సొసైటి నిర్వ హకులు బంధర్ లక్ష్మి తెలిపారు.బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రేపటి నుండి ఏప్రియల్ నెల 24 గురువారం వరకు 41 రోజులు ఉచిత ధ్యాన తరగతులు నిర్వహించబడుచున్నవని ఈ ధ్యానం ద్వారా ఉన్నతపైనశక్తి పొందుతారనే ఉద్దేశ్యంతో ఉచిత ధ్యాన తరగతులు ఏర్పాటుచేసున్నామని తెలిపారు .రైలు పేటలోని తడవర్తి రామ్మోహన రావు కళ్యాణ మండపంలో ప్రతిరోజు ఉదయం 5 గం. నుండి 7గం. వరకు మరియు సాయంత్రం 6 నుండి 8 గం. వరకు, ప్రతి ఆదివారం 10 గం నుండి 5 గం వరకు సీనియర్ మోస్ట్ మాస్టర్స్ చేత ఈ 41 రోజులు వరకు జరుగుతాయని పట్టణ పరిసర ప్రాంత ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కుండలు పంపిణీ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని వాసవి క్లబ్,కుబేర వనితా క్లబ్ ల ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రంబుర్లే కిరణ్ కుమార్ ఇంటి ఆవరణలో మంచినీటి కుండలను ముఖ్య అతిథిగా విచ్చేసిన క్లబ్ రీజియన్ చైర్పర్సన్ ఎండూరి వెంకట నాగ రాఘవేంద్రరావు,రీజియన్ సెక్రటరీ సిహెచ్ శివ బ్రహ్మయ్య లు కుండల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వాసవి క్లబ్ ప్రెసిడెంట్ బూర్లె వెంకట చంద్రశేఖర్ మాట్లాడుతూ ఏటా క్రమం తప్పకుండా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మంచినీటి కుండలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ప్రస్తుతం 50 కుండలను పంపిణీ చేశామని త్వరలో గ్రామం మొత్తం పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తూనుగుంట్ల వెంకటేశ్వరగుప్త,బూర్లే సుబ్బారావు,చెన్నా వెంకట ఉమామహేశ్వరరావు,బొలిశెట్టి శ్రీనివాసరావు,బూర్లే రామప్రసాద్ తూనుగుంట్ల శ్రీధర్,బూర్లె విజయకుమార్,కొత్త రవితేజ విడేల వెంకట్రావు,మద్దుల లక్ష్మీ ప్రియ పాల్గొన్నారు.

# చల్లారెడ్డిపాలెం, కొత్తపేటలో 'పొలం పిలుస్తుంది'



వేటపాలెం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు రైతులకు వ్యక్తిగతంగా వ్యవసాయ పనిముట్లు ట్రాక్టర్ డ్రోన్ పనిముట్లు, రోటో వేటర్, తైవాన్ స్ప్రేయర్ ,బ్యాటరీ స్ప్రేయర్, బ్రష్ కట్టర్ పవర్ వీడర్, పవర్ టిల్లర్ మొదలైన పరికరాలను 50శాతం రాయితీపై చిన్న, సన్న కారు రైతులకు, ఎస్సీ ,ఎస్టీ రైతులకు, జనరల్ కేటగిరి రైతులకు పంపిణీ చేసేందుకు వ్యవసాయ యాంత్రీకరణ 2024-25 పథకం కింద ఏపి ఎస్ఏఐడిసి లిమిటెడ్, గుంటూరు జిల్లా వారి ద్వారా రైతులకు ఆర్థిక భారం తగ్గించుటకు ఈ పనిముట్లను అందించటం జరుగుతుంది. మండలా నికి 10.05 లక్షల రూపాయల విలువైన వివిధ రకాల పనిముట్లను కేటాయించడం జరిగిందన్నారు. గ్రామాల రైతులు రైతు సేవా కేంద్రం కెళ్ళి పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డ్, ట్రాక్టర్ ఆర్ సి బుక్ రైతు వాటా రుసుము, ఆధార్ కార్డు తీసుకొని తగు దస్తావేజులు తీసుకొని సమీప రైతు సేవ కేంద్రంకు వెళ్లి వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని మండలంలోని ప్రతి రైతు సద్వినియోగ పరచుకోవాల్సిందిగా మండల ఏఓ ఐ.కాశీ విశ్వనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విఏఏ జ్యోతి, విఏఏ శివ నాగ బాబు, విస్తరణ అధికారి గోపి, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దినోత్సవం వేడుకలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 14సంవత్సరాలు పూర్తి చేసుకుని 15వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా మండల కేంద్రంలోని త్రిపురాంతకంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సింగారెడ్డి పోలి రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీల పరిధిలోని ఎంపీటీసీలు సర్పంచులు మాజి సర్పంచులు నాయకులు కార్యకర్తలు వైయస్సార్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహణలో భాగంగా స్థానిక వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటాన్ని మండలనాయకులంతా చేత పట్టుకుని మానవహారం లాగా ఏర్పడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి మాజీ అధ్యక్షులు పబ్బిశెట్టి పద్మజా మల్లికార్జునరావు, ముడివేముల గొల్లపల్లి సర్పంచులు దర్శి కృష్ణమూర్తి, తిరుమల నారాయణ, ఎస్సి సెల్ మహిళా నాయకురాలు సరళ కుమారి, కన్నబాబు సుబ్రమణ్యం, నారాయణరెడ్డి, ఇవి రెడ్డి, బి.వెంకట కాశిరెడ్డి, దూపాడు ఎంపీటీసీ సభ్యురాలు, మరికొందరు నాయకులు పాల్గొన్నారు.

## వెలుగొండ ప్రాజెక్ట్ నిర్వాసితుల గోడు పట్టని ప్రభుత్వం



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: వెలుగొండ ప్రాజెక్ట్ పరివాహక ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం, ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులు సదరు గ్రామాలలో తీవ్రమైన ఈతి బాధలతో జీవనం వెల్లదీస్తున్నారని, వారి సమస్యలను పరిష్కరించి మౌలిక సౌకర్యాలు కల్పించకుండా నిర్వాసితులు మగ్గిపోతున్నారని అన్నారు. గ్రామాలలో మౌలిక సౌకర్యాలు కల్పించవలసిందిగా ప్రభుత్వాలకు విన్నవించిన సందర్భాల్లో మీ గ్రామం ముంపు గ్రామమని, మౌలిక సౌకర్యాలు కల్పించడం కుదరదని అధికారులు చెప్పడం జరుగుతుందని ప్రజలు జిల్లా కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. శ్రీ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను అధ్యయనం చేసేందుకు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు ఈరోజు సుంకేసుల గ్రామాన్ని సందర్శించి వాళ్ళ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు పంట రుణాలు కానీ, రైతు భరోసా, పొదుపు మహిళలకు డ్వాక్రా రుణాలు తదితర ఎటువంటి సౌకర్యాలు లేక ప్రతి కుటుంబం పీకల లోతు అప్పుల్లో ఉన్నామని ప్రజలు సిపిఎం జిల్లా కార్యదర్శి మాబు దృష్టికి తీసుకువచ్చారు. యువతీ యువకులకు కటాఫ్ డేటు పెరుగుదల జరగాలంటే మరో పోరాటానికి సిద్ధం కావాలని నిర్వాసితులకు పిలుపునిచ్చారు. మాబు వెంట సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దగ్గుపాటి సోమయ్య, నిర్వాసిల సంఘం నాయకులు ఆవుల పాపిరెడ్డి, కాశిరెడ్డి ఉన్నారు.

# ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంపై కళాకారుల ప్రదర్శన



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఉప్పు సత్యాగ్రహం గురించి బిఏ చదువుతున్న విద్యార్థులకు బుధవారం నాటక రూపంలో ప్రదర్శించారు. 1930 మార్చి 12వ తేదీన అహమ్మదాబాద్‌లోని శబర్మతి ఆశ్రమం నందు చేపట్టిన ఉప్పు సత్యాగ్రహం గురించి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీదర్ నాయుడు,డాక్టర్ పి ప్రదీప్ లు మాట్లాడుతూ ఉప్పుపై ఆంగ్లేయ ప్రభుత్వం పన్ను విధించడాన్ని నిరసిస్తూ జాతిపిత మహాత్మా గాంధీ స్వాతంత్రోద్యమ కాలంలో చేపట్టిన మహోజ్యలమైన ఉద్యమం ఉప్పు సత్యాగ్రహం.గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ నుంచి 1930వ సంవత్సరం మార్చి 12 తేదీన మహాత్మాగాంధీ. దండి యాత్రను ప్రారంభించారు. గాంధీ దండిలో ఉప్పు చట్టాలను ఉల్లంఘించినప్పుడు ఇది కోట్లాది భారతీయులు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొనడానికి స్ఫూర్తినిచ్చింది. తోట నర్సయ్య నాయుడు ఆంధ్రలో 'ఎత్తిన జెండా దించని నాయకుడిగా కీర్తిపొందారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైసిపి ఆవిర్భావ దినోత్సవ జెండా ఆవిష్కరణ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల్లోని నటరాజ్ సెంటర్లో మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ వ్యవస్థాపకులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. వైసీపీ సీనియర్ నాయకులు వైసీపీ నాయకులతో కలసి ముందుగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు ఏ ఒక్క హామీని నెరవేర్చలేకపోయిందని విమర్శించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించారని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపట్టడం తప్ప,రాష్ట్ర అభివఅద్ధికి అడుగులు వేయలేకపోతుందని ఆరోపించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను పెంచేందుకు,పార్టీని బలోపేతం చేసేందుకు సమిష్టిగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుమ్మ యల్లేష్ యాదవ్, రాంభూపాల్ రెడ్డి, లాలు నాయక్, యక్కంటి లింగారెడ్డి, గుమ్మా అల్లూరయ్య, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో క్లస్టర్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు ప్రారంభించినట్లు ప్రధానోపాధ్యాయులు కాంప్లెక్స్ చైర్మన్ ఎం.శేఖర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఐ.పురుషోత్తం పాల్గొని పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ ఎప్పటికప్పుడు విద్యార్థుల నేర్చుకునే స్థాయికి అనుగుణంగా, వారికి ఆసక్తి పెరిగే విధంగా నూతన వ్యూహాలను అనుసరిస్తూ తమ బోధనను, అభ్యాసనా పద్ధతులను మార్చుకొని గ్రేట్ విధానంలో తక్కువగా ఉన్న విద్యార్థులను మెరుగైన స్థాయికి తీసుకొచ్చేందుకు ప్రయత్నించాలన్నారు. అనంతరం కాంప్లెక్స్ చైర్మన్ ఎం.శేఖర్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పాల్గొనాలని హాజరు శాతం తగ్గకుండా షెడ్యూల్ ప్రకారం సమావేశాలు నిర్వహించబడతాయన్నారు. హాజరయ్యే ఉపాధ్యాయులకు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమానికి సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ పి.శ్రీనివాస్ రెడ్డి అబ్జర్వర్‌గా వ్యవహరించారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎరువులు అధికంగా వాడటం వల్ల భూసారం దెబ్బతింటుంది



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు విజయబాబు సూచించారు.బుధవారం రేపల్లె మండలం లో వడ్డీవారి పాలెం గ్రామంలో స్కూల్ సాయిల్ హెల్త్ కార్డ్ మీద విద్యార్థులకు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ విజయబాబు మాట్లాడుతూ ప్రతి రైతు భూమి యొక్క సారాన్ని పెంచే విధంగా సేంద్రియ ఎరువులు వాడి భూమి యొక్క సారాన్ని కాపాడాలని సూచించారు.బాపట్ల ఎం ఎస్ టిల్ ల్యాబ్ నుంచి టెక్నికల్ ఏవో వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులకు రైతులకు సాయిల్ హెల్త్ కార్డ్ వలన కలిగే లాభాలను గురించి వివరించారు. ప్రతి రైతు కూడా రెండవ పంట అనంతరం వేసవిలో మట్టి నమూన పరీక్ష చేయించుకుని ఎరువులు వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్డీ లక్ష్మోజీ , గ్రామ వ్యవసాయ సహాయకురాలు సిహెచ్ సుమ , స్కూల్ టీచర్ లక్ష్మణుడు , విద్యార్థులు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## పని భారం తగ్గించండి



పామూరు, మేజర్‌న్యూస్: పంచాయతీ కార్యదర్శులకు విధి నిర్వహణలో పని భారం తగ్గించాలని బుధవారం పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓ బ్రహ్మయ్యకు వినతిపత్రం అందజేశారు. వివిధ రకాల సచివాలయ సర్వేలు, గ్రామ పంచాయతీకి సంబంధించిన పనుల టార్గెట్లతో పంచాయతీ కార్యదర్శులు తీవ్ర ఒత్తిడికి గురి అవుతు న్నారన్నారు. ఒత్తిడి తగ్గించేలా జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లాలని మండలలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓకు వినతి పత్రం రూపంలో సమస్యలు విన్నవించారు.

## గయాజ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కదిరి



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన షేక్ గయాజ్ ఇటీవల అనారోగ్యంతో అకాలమరణం చెందిన విషయం విదితమే. బుధవారం కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు గయాజ్ నివాస గృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ షేక్ జిలానీ, మాజీ కౌన్సిలర్స్ షేక్ ఫయాజ్, రహీమ్, భారతి, బొట్టు శ్రీను, షరీఫ్, రహమాన్, బిసి సంఘం నాయకులు బత్తుల ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దారుగా శ్రీనివాసులు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని నూతన తహశీల్దారుగా టి.శ్రీనివాసులు బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. శ్రీనివాసులు కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పని చేస్తూ బదిలీపై ఉలవపాడు తహశీల్దారుగా వచ్చారు. ఇక్కడ పనిచేస్తు న్న తహశీల్దార్ లావణ్య కందుకూరుకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా రెవిన్యూ సిబ్బంది శ్రీనివాసులుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు.

## జడ్పీటీసీ వేణుగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



కర్లపాలెం, మేజర్ న్యూస్.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ కార్యాలయంలో జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేశారు. భవిష్యత్ లో ఉన్నత పదవులు అలంకరించాలని పలువురు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష,మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ బాష,పి.చంద్రశేఖర్ రెడ్డి, షేక్ గఫూర్,గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బాజి,సయ్యద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో నూతన చేరికలు



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో మూలపాలెం గ్రామం నుండి బాపట్ల రూరల్ మండల అధ్యక్షులు దాసరి ఏసుబాబు అధ్యక్షతన జనసేన పార్టీలో బెజ్జం బాబురావు, భూపతి సాయితేజ, గార్నిపూడి క్రీస్తుబాబు, మిక్కిలి సురేష్, పేరం చిన్న, చేరి కండువాలు వేపించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి పిట్టల వానిపాలెం మండల అధ్యక్షులు హుస్సేన్ బేగ్ (దాదా), ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ సభ్యురాలు, బాపట్ల ప్రభుత్వ ఆసుపత్రి డెవలప్మెంట్ సభ్యురాలు జిడుగు విజయ మాధురి దమ్మన్నవా రిపాలెం సర్పంచ్ గుర్రపుశాల వెంకటేశ్వరమ్మ , సుబ్బరాజు , పడమటి ధర్మారావు, సత్యనారాయణ మాస్టారు, కొక్కిరాల రాజేంద్ర,గంట నాగమల్లే శ్వరరావు ,బడే అంకమ్మరావు, కొక్కిరాల రవికుమార్ నాయుడు, సంగీతం ఏసోబు, చిల్లపల్లి ఏసోబు, సయ్యద్ అన్సారీ, షేక్ జహీర్ బాషా, జాకీర్ హుస్సేన్, జనసైనికులు, జనసేన నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## వైసీపీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు సక్రమంగా అందాయని వైసీపీ పార్టీ మాజీ మండల అధ్యక్షులు వై.సీతారామిరెడ్డి అన్నారు. కర్లపాలెం ఐలాండ్ సెంటర్ లో వైసీపీ పార్టీ 15 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.వైఎస్ ఆర్ కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీతారామిరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికి వైసీపీ పార్టీ 42 శాతం ఓటు బ్యాంకు కలిగి ఉందన్నారు.మరల వచ్చేది వైసిపి పార్టీదే అధికారమని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం, పివి పాలెం మండల అధ్యక్షులు ఏడుకొండలు, లీలా శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ యారం వనజ,బానుప్రసాద్,మల్లెల వెంకటేశ్వర్లు, కేసాని వరప్రసాద్ ,తోట వెంకటరమణ,సమ్మెట వెంకటేశ్వరరెడ్డి,రామ్మోహన్ రావు,జయభారత్ రెడ్డి ,షేక్ రాజు ,శంషీర్ ,శివారెడ్డి ,పి.సుబ్బారావు, బెనర్జీ ,రత్నం ,సాగర్,మనోహర్,ఇమ్రాన్,పి.శ్రీనివాసరావు,కాగిత మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాతి ముఖ మండపం నిర్మాణానికి రూ.1,00,116లు విరాళం



అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం రాతి ముఖ మండప నిర్మాణానికి రూ.1,00,116/- విరాళాన్ని బుధవారం ఆలయ సహాయ కమిషనర్ తిమ్మానాయుడుకు అందించారు. అద్దంకి పట్టణానికి చెందిన దివంగత వడ్డెళ్ళ మోహన్ రావు జ్ఞాపకార్థం అమెరికా లో ఉంటున్న ఆయన కుమార్తె సుస్మిత అల్లుడు యశ్వంత్ తరపున పరిటాల ఆదినారాయణ నగదును అందించారు.

## నూతన డైరీ ఆవిష్కరణ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ చేతుల మీదుగా డ్యూప్యూటి కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డ్యూప్యూటీ కలెక్టర్ల డైరీ ఆవిష్కరణ చేశారు. డిఆర్ఓ గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియా తదితరులు ఉన్నారు.

# ఒకవైపు పరీక్ష విధులు.. మరోవైపు క్లస్టర్ సమావేశం



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహణకు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తుంటే మరోవైపు క్లస్టర్ మీటింగ్ కు వెళ్లాలంటూ ఉపాధ్యాయులకు హుకుం జారీ చేయడం ఎంతవరకు సమంజసం. ఇంటర్మీడియట్ పరీక్ష విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు పరీక్ష అనంతరం ఒంటిగంటకల్లా క్లస్టర్ రావడం ఎలా సాధ్యం. పరీక్షా కేంద్రాల్లో చీప్ సూపర్డెంట్లు డిపార్ట్మెంట్ ఆఫీసర్లు తనిఖీ చేసి పరీక్ష గదులు కావాల్సిన మౌలిక వసతులు కల్పించుకునే పనిలో వారు ఉన్నారు. వారు కూడా క్లస్టర్ మీటింగ్ హాజరు కావాలి అయితే దగ్గర అందుబాటులో ఉన్న క్లస్టర్ సమావేశానికి హాజరై అవకాశాన్ని మాత్రం కల్పించారు. కొత్తపట్నం క్లస్టర్ ప్రత్యేక అధికారి జిసిడిఓ హేమలత, అల్లూరు క్లస్టర్‌కు ఎంఈఓ 1 తులసి కుమారి పరిశీలించి పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఆమె వెంట క్లస్టర్ హెచ్ఎం ఎం శ్రీదేవి, అల్లూరు క్లస్టర్ హెచ్ఎం సుబ్బారావు, హాజరయ్యారు. మండలంలో కొత్తపట్నం అల్లూరు ఈతముక్కల మూడు క్లస్టర్లు ఉండగా కొత్తపట్నంలో 102 మంది ఉపాధ్యాయులకు గాను 69 మంది హాజరయ్యారు 19 మంది ఆన్ డ్యూటీ 11 మంది మెడికల్ చైల్డ్ కేర్ సెలవుల్లో ఉన్నారు. అల్లూరు లో 68 మందికి గాను 62 మంది, ఈతముక్కల లో 80 మంది గాను 77 మంది హాజరయ్యారు. మిగిలిన వారంతా పరీక్ష విధుల్లో పనిచేస్తున్నారు. ప్రభుత్వం పరీక్షల సమయంలో ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తుండగా, మరోవైపు 10వ తరగతి విద్యార్థులను పబ్లిక్ పరీక్షలకు సిద్ధం చేస్తూ స్టడీ అవర్స్ కండక్ట్ చేస్తున్నారు. ఇంకొక వైపు ఇంటర్మీడియట్ పరీక్షలకు ఉపాధ్యాయులు ఇన్విజిలేషన్ చేస్తున్నారు. ఈ టైంలో క్లస్టర్ మీటింగ్లు ఏర్పాటు చేయటం ఏమిటి అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులకు మధ్యాహ్నము సెలవు ప్రకటించి ఉపాధ్యాయులను బలవంతంగా క్లస్టర్ మీటింగ్ కు రావాలని అనడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు పరీక్షల సమయంలో ఇలాంటి మీటింగ్లు పెట్టకుండా ఉంటే బాగుంటుందని విద్యార్థులు తల్లిదండ్రులు అంటున్నారు.

# ఉప్పు కొటారు రైతులకు రోడ్డు సౌకర్యం కల్పించాలి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: ప్రజా చైతన్య యాత్రలో భాగంగా బుధవారం కొత్తపట్నం ఉప్పు రైతులు సమస్యలపై సిపిఎం బృందం పర్యటన చేయటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి మాట్లాడుతూ ఉప్పు కొటారు భూములు సాగు చేస్తున్నటువంటి రైతుల కరెంటు మోటార్లకు ఇండస్ట్రియల్ క్రింద ఒక్కొక్క రైతుకు నెలకు 2000 నుండి 5000 రూపాయిలు వరకు కరెంటు బిల్లులు వస్తున్నాయని, చిన్న సన్న కారు పేద రైతులు అకాల వర్షాలు ,గిట్టుబాటు రేటు లేకుండా తీవ్రంగా ఇబ్బంది పడుతున్న రైతులకు వచ్చే కరెంటు భారం ఉప్పు రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని, అగ్రికల్చర్ లాగే ఉప్పు రైతులకు కూడా ఉచిత కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేసారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.బాలకోటయ్య మాట్లాడుతూ ఉప్పు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రవాణా సౌకర్యం కొరకు రోడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి ఎస్.స్వామి రెడ్డి మాట్లాడుతూ ఉప్పు రైతులంతా ఐక్యతంగా ఉండి అగ్రికల్చర్ లాగా ఉప్పు కొటారు భూములకు కూడా ఉచిత కరెంట్ సాధించుకోవాలని వర్షాకాలంలో ఇసుక మెట్లు దిబ్బలు వేయకుండా ఉపాధి పథకం ద్వారా వర్షపు అడ్డకట్టలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఆంజనేయులు, కే.శీను, కే.శ్రీరాములు, టి.నాగార్జున్, రఘు, పి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ నాయబ్ రసూల్‌కి ఘన సన్మానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని రైల్వే స్టేషన్ నందు షేక్ నాయబ్ రసూల్ స్టేషన్ సూపరిండెంట్‌గా విధులు నిర్వహిస్తూ జగ్గం బొట్ల కృష్ణాపురం రైల్వే స్టేషన్‌కు బదిలీపై వెళ్తున్న శుభ సందర్భంగా తోటి స్టేషన్ సూపరిండెంట్లు, తోటి రైల్వే ఉద్యోగులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టేషన్ సూపరెండెంట్ షేక్ నాయబ్ రసూల్ గిద్దలూరు రైల్వే స్టేషన్ నందు చేరినప్పటి నుండి ఇప్పటి వరకు ఎనలేని సేవలను అందించారని, డ్యూటీని సక్రమంగా నిర్వర్తించే వారిని, పేద వారికి సహాయం చేసే గుణం కలిగిన దాత అని, మంచి మనసున్న వ్యక్తి అని, సౌమ్యుడు అని, గిద్దలూరు రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం ఆయన తన వంతు కృషి చేసిన గొప్ప వ్యక్తి అని, తోటి సిబ్బందితో కలిసి మెలిసి పని చేసేవాడని, నాయబ్ రసూల్ లాంటి మంచి వ్యక్తి బదిలీ కావడం చాలా బాధాకరంగా వున్నా ఆయన జగ్గం బొట్ల కృష్ణాపురం లో కూడా మంచి పేరు తెచ్చుకోవాలని దేవున్ని కోరుకుంటున్నామని వారు అన్నారు. గిద్దలూరు స్టేషన్ సూపరెండెంట్ షేక్ నాయబ్ రసూల్ కు తోటి రైల్వే ఉద్యోగస్తులు అందరూ శుభాకాంక్షలు తెలియచేశారు. సన్మానం అనంతరం నాయబ్ రసూల్ అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే సిబ్బంది, బంధుమిత్రులు, ఆర్పిఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పరీక్షల నిలుపుదల ఉండకూడదు



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రైవేట్ పాఠశాలల్లో చదివే పదవ తరగతి విద్యార్థులకు ఫీజు బకాయిలు పడ్డారు అన్న కారణంగా హాల్ టికెట్స్ ఇవ్వటం లేదని చైల్డ్ రైట్స్ కమిషన్ దృష్టికి వచ్చినది. చైల్డ్ రైట్స్ కమిషన్ మెంబర్ పద్మావతి ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించడం జరిగింది. బుధవారం సాయంత్రం లోపు పదవ తరగతి రాసే విద్యార్థులందరికీ హాల్ టికెట్స్ అందే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు .కావున ఉప విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు మీ డివిజన్ /మండలం లోని అన్ని ప్రైవేట్ పాఠశాలల వారికి సదరు విషయాన్ని వివరించి ప్రతి విద్యార్థికి హాల్ టికెట్ అందే విధంగా చర్యలకు ఆదేశించారు బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరాం పురుషోత్తం.



## జనసేన జెండా ఆవిష్కరణ

బాపట్ల రూరల్, మేజర్ న్యూస్: బాపట్ల మండలం మూలపాలెం గ్రామంలో బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ఆధ్వర్యంలో బెజ్జం బాబురావు అధ్యక్షతన బాపట్ల రూరల్ మండల పార్టీ అధ్యక్షులు దాసరి ఏసుబాబు నిర్వహణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి తదుపరి జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిట్టల వాని పాలెం మండల అధ్యక్షులు హుస్సేన్ బేగ్ (దాదా), ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ సభ్యురాలు, బాపట్ల ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ కార్యవర్గ సభ్యురాలు జిడుగు విజయ మాధురి, సత్యనారాయణ మాస్టారు, కె ఆర్ కె నాయుడు, కొక్కిరాల రాజేంద్ర, బడే అంకమ్మరావు, భూపతి,సాయి తేజ, గార్నిపూడి క్రీస్తు బాబు, మిక్కిలి సురేష్, పేరం చిన్న, చిల్లపల్లి ఏసోబు,ఊసా ప్రసాద్, ఊసా మాధవి, గ్రామస్తులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, జన సైనికులు,వీర మహిళలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై సమీక

బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లా కలెక్టర్ల తో విజయవాడ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జరగబోవు పదవ తరగతి పరీక్షలు, స్వచ్ఛంద కార్యక్రమాలు, పి 4 సర్వే, ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై చర్చించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో 6,19,275 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్ష వ్రాయబోతున్నారని. పరీక్షల నిర్వహణ పారదర్శకంగా ఉండాలని, ప్రతి పరీక్ష గది యందు సరియైన వెలుతురు , ఫ్యాన్లు , త్రాగునీటి సౌకర్యం, బాత్రూం సౌకర్యం కలిపించాలని , పరీక్ష వ్రాసే అభ్యర్థులు అందరూ నిర్దేశిత సమయంకు ఉండాలని, పరీక్షల నిర్వహణకు పోలీసు వారు ముందుగానే సంబంధిత పరీక్ష కేంద్రాలకు కావలసిన బందోబస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించినారు. ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష గదికి పంపాలని , ఇన్విజిలేటర్లు ,సూపర్వైజర్లు, సిబ్బంది సెల్ ఫోన్లతో పరీక్షా కేంద్రాలకు రాకూడదని , పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ కొనసాగించాలని ఆదేశించారు. ప్రతి మూడవ శనివారం ను స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ దివస్ గా పాటించి వంద శాతం ప్రజల భాగస్వామ్యం తో కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ప్రజాప్రతినిధుల భాగస్వామ్య ఉండాలని కోరారు. అన్ని ప్రవేట్ సంస్థలలో కూడా కార్యక్రమాలు జరిగే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సారి థీమ్ రీ యూజబుల్స్ ను ప్రోత్సహించే ఉద్దేశ్యం కావున ఈ విధమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అక్టోబరు 2 వ తారీఖు నాటికి కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ 100% సాధించే దిశగా అడుగులు ముందుకు వేయాలని కోరారు.

# పార్టీ నాయకులకు ఆహ్వానం

బాపట్ల, మేజర్‌న్యూస్: చట్టపరమైన చట్రంలో ఎన్నికల ప్రక్రియను మరింత బలోపేతం చేయడానికి పరస్పర చర్య కోసం భారత ఎన్నికల సంఘం ప్రత్యేకంగా వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులను సీనియర్ నాయకులను ఆహ్వానిస్తుందని బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆర్ వో, జిల్లా ఎన్నికల అధికారి, చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ స్థాయిలో ఏవైనా పరిష్కరించని సమస్యల ఉంటే ఈ ఏడాది ఏప్రిల్ 30 వ తేదీ నాటికి అన్ని జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల నుండి భారత ఎన్నికల సంఘం సూచనలను ఆహ్వానిస్తోందని ఆయన తెలిపారు.మంగళవారం ఈ నెల 11వ తేదీన రాజకీయ పార్టీలకు జారీ చేసిన వ్యక్తిగత లేఖలో కమిషన్ ఏర్పాటు చేసిన చట్టానికి అనుగుణంగా ఎన్నికల ప్రక్రియలను మరింత బలోపేతం చేయడానికి పరస్పర అనుకూలమైన సమయంలో వివిధ పార్టీల అధ్యక్షులు, పార్టీ సీనియర్ సభ్యులతో పరస్పర చర్చకు కూడా ఆహ్వానించిందని అన్నారు. అంతకుముందు గత వారం భారత ఎన్నికల సంఘ సమావేశం సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రత్యేకంగా చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్, డిస్ట్రిక్ ఎలక్షన్ ఆఫీసర్, ఈ ఆర్ ఓలను ఈ విషయమై ఆదేశించారని ఆయన చెప్పారు. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా పరస్పర చర్చలు జరపాలని అటువంటి సమావేశాలలో అందిన ఏవైనా సూచనలను ఉంటే చట్టబద్ధంగా ఇప్పటికే అమలులో ఉన్న చట్టపరమైన చట్రం పరిధిలో పరిష్కరించాలని ఈ ఏడాది మార్చి 31వ తేదీ లోపు కమిషన్ చర్య తీసుకున్న నివేదికను సమర్పించాలని కూడా కమిషన్ రాజకీయ పార్టీలను కోరిందని అన్నారు. రాజ్యాంగం, ఎన్నికల ప్రక్రియల యొక్క అన్ని అంశాలను కవర్ చేసే చట్టబద్ధమైన ఫ్రేమ్ వర్క్ ప్రకారం కమిషన్ గుర్తించినారు.

# ఓటమికి కుంగిపోవొద్దు భవిష్యత్ వైసిపిదే



పొదిలి, మేజర్‌న్యూస్: వైసిపి ఓటమికి కుంగిపోకుండా పార్టీ కార్యకర్తలు,నాయకులు పనిచేయాలని, అప్పుడే విజయం సాధించగలమని కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పొదిలిలోని ఆయన నివాసంలో మండల నాయకులు తో కలిసి కేక్ కట్ చేసి కార్యకర్తలకు నాయకులకు పంచిపెట్టారు.ఈ సందర్బంగా ఉడుముల మాట్లాడుతూ ప్రజలకు కార్యకర్తలకు అనుక్షణం అండగా ఉంటూ దూసుకుపోతున్న వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ వసంతంలోకి అడుగుపెట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం పాలన సాగించి తొమ్మిది నెలలు అవుతున్న సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేక పోయిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోరబోయిన మురళి కృష్ణ,జడ్ పీటీసీఅక్కిదాసరి ఏడుకొండలు, మండల పార్ట్ కన్వీనర్ మోర శంకర్ రెడ్డి,మార్కాపురం నియోజకర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఏలూరి సంజీవ రెడ్డి, జిల్లా పార్టీ కార్యదర్శి కోటేశ్వరావు, జిల్లా పార్టీ కన్వీనర్ నాగం ప్రసాద్, రేగడపల్లి మాజీ సింగల్ విండో అధ్యక్షులు కామసాని వెంకటేశ్వర్లు రెడ్డి, ఎంఆర్ఎఫ్ వెంకటేశ్వర్లు రెడ్డి, ఎం శ్రీనివాసులు రెడ్డి,బైరెడ్డి కొండారెడ్డి,కోనేటి రెడ్డి, పిన్నిక పిచ్చయ్య, అంజయ్య, పకీర్ రెడ్డి, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్సార్‌సిపి ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలో వైసీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, వైసీపీ మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డిలు ఎగురవేశారు. అనంతరం దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యకర్తలకు సీట్లు పంచి పెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ 14 ఏళ్లు పూర్తిచేసుకొని 15వ సంవత్సరంలోకి అడుగు పెట్టిందన్నారు. ఎన్నో పోరాటాలతో పార్టీ అంచెలంచెలుగా ఎదిగిందన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలన సువర్ణ అక్షరాలతో లిఖించబడేలా సాగిందన్నారు.తాడిత, పీడిత,బడుగు,బలహీన వర్గాలకు వైసీపీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీని గెలిపించుకునేందుకు కార్యకర్తలంతా సిద్ధంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెట్ప్ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాజీర్ బాషా, పుల్లల చెరువు జడ్పిటిసి వాగ్యా నాయక్, సర్పంచ్ రామావత్ అరుణా బాయి, నాయకులు ఉడుముల శ్రీనివాసరెడ్డి,కుందూరు ఉ మామహేశ్వర రెడ్డి, కొప్పర్తి ఓబులరెడ్డి,ఎర్రంరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, గురిజేపల్లి వలి, సింగా



ప్రసాద్, మురళీధర్ రెడ్డి, సూరే రమేష్, సూరే ప్రసాద్ పబ్బిశెట్టి శ్రీను, రాము లు నాయక్, సుందరరాజు, ఆవుల కోటిరెడ్డి, రాంబాబు, హరిబాబు నాయక్, జెబివుల్లా, కొర్రపోలు జయరావు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంట కోత ప్రయోగం పరిశీలన



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొట్లగూడూరు గ్రామంలో బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసరావు పరిశీలించారు. పంట కోత ప్రదేశంలో పంట కోత ప్రయోగం చేశారు. బొట్లగూడూరు, కంభాలదిన్నే గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించ్చారు. పార్మర్ రిజిస్టేషన్, ఈ పంట నమోదు, వ్యవసాయ యాంత్రీకరణ, పంటల కోత ప్రయోగశాల ప్రాముఖ్యత గురించి వివరించారు. కరువు ప్రాంతాలలో ప్రతీక దిష్టి సారించాలని టిడిపి విభిన్న ప్రతిభా వంతుల రాష్ట్ర కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి జిల్లా వ్యవసాయ అధికారికి వివరించారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల వ్యవసాయంధికారి కె.రాధ, ఇన్సూరెన్స్ ఎజెంట్ వెంకటేశ్వర్లు, వీఆర్ఓ ఖలీఫా, విఏఏ హరికృష్ణ, రమేష్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## హైదరాబాదు వాగ్దేవి ట్రస్టు విద్యార్థినీలకు పరీక్షా సామాగ్రి పంపిణీ

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : హైదరాబాదు వాగ్దేవి ట్రస్టు సేవా కార్యక్రమాలలో భాగంగా మండలంలోని కస్తూరి బా పాఠశాల విద్యార్థినులు నలభై మందికి పాడ్లు, పెన్నులు, స్కేలు పంపిణి చేశారు. ఆ సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయిని అన్నపూర్ణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సంస్థ కో -ఆర్డినేటర్ డా. భరద్వాజ రావినూతలపాల్గొని వస్తువులు అందించారు. ఆ సభలో స్థానిక సర్పంచి ముసలారెడ్డి, కన్వీనర్ నిమ్మల శ్రీను ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సంస్థ వ్యవస్థాపకులు సిద్దార్ద, ట్రెజరర్ శ్రీ లేఖ్య విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని వారు కోరారు.

# విధి నిర్వహణలో ప్రతిభ కనపరచిన సిబ్బందిని అభినందించిన ఎస్.పి







దర్శి మేజర్‌న్యూస్. విధి నిర్వహణలో ప్రతిభ కనపర్చిన పోలీసులు ను జిల్లా ఎస్. పి ఆర్. దామోదర్ అభినందించారు. ఇటీవల జరిగిన గంజాయి కేసులు లో పోలీస్ లు నిందితులను పట్టుకున్నారు. అదేవిదంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ దొంగతనం కేసు లో అంతర్ జిల్లాల దొంగలు ను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి లక్షల రూపాయలు సొత్తు ను స్వాధీనం చేసుకున్నారు. విధినిర్వహణలో ప్రతిభ కనబరిచిన దర్శి సీఐ వై రామారావు, ముండ్లమూరు ఎస్సై నాగరాజు, దర్శి ఎస్సై మురళి, తాళ్లూరు ఎస్సై మల్లికార్జున, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు, కానిస్టేబుల్ మహేష్, మరియాబాబు, కిరణ మహేష్, ఐటి కోర్ కానిస్టేబుల్ బ్రహ్మం, హెూంగార్డులు ఖాసీం, ఖాసి రాజులను జిల్లా ఎస్పీ ఆర్. దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.వారికి ప్రశంస పత్రాలను జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో దర్శి డి. ఎస్. పి లక్ష్మి నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవం



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని నాగంపల్లిలో వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం బుధవారం ఆ గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.14 వసంతాలు పూర్తి చేసుకుని 15 వ వసంతం లోకి అడుగుపెట్టిన సందర్భంగా మండల యూత్ అధ్యక్షుడు సైకం రమణారెడ్డి, ఎంపిటిసి కొండ్రు వెంకటేశ్వర్లు ఆధ్యర్యంలో కేక్ కటింగ్ చేశారు.కేక్ పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాతిరెడ్డి పెద్ద వెంకటరెడ్డి సోషల్ మీడియా కో కన్వీనర్ కోటపాటి బ్రహ్మ రెడ్డి, టంగుటూరి వెంకట్రావు, గ్రామ నాయకులు సానికొమ్ము కాశిరెడ్డి, పానుగొటి వెంకటస్వామి, తంగిరాల చిన్నపురెడ్డి, కందుల వెంకటరెడ్డి, తాతిరెడ్డి తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ విగ్రహానికి నివాళులు



పొదిలి, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయనగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం వైకాపా నాయకులు ఘనంగా నిర్వహించారు. తొలుత స్థానిక పెద్ద బస్టాండ్ సెంటర్లోని దివంగత ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైసిపి 15వ ఆవిర్భావ దినోత్సవ భారీ కేకును కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. బుధవారం వైసీపీ ఆధ్వర్యంలో ఒంగోలులో నిర్వహించనున్న యువత పోరు పోస్టర్ను ప్రదర్శించారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి గొలమారిచెన్నారెడ్డి, జి శ్రీనివాసులు, కల్లం వెంకట సుబ్బారెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బానీ భాష,వర్షం ఫిరోజ్, షేక్ మహబూబ్ బాషా, ముల్లా జాకీర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి హెూమానికి, భోజనాలకు రూ.50వేలు వితరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: హరిద్వార్‌లోని గత 108 సంవత్సరాలుగా అఖండ దీపం వెలుగుతూ ఉంది, అది ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం కొలుకుల గ్రామంలోని శ్రీ రామాలయానికి భక్తుల సందర్శనార్థం తీసుకువస్తున్న సందర్భంగా 108 హోమ గుండాలతో కూడిన గాయత్రి హెూమానికి పూజా ద్రవ్యాలకు సంబంధించి రూ 50 వేలు ఆనం ఆషారావు అందజేశారు. ఈ కార్యక్రమానికి వస్తున్నటువంటి భక్తులకు భోజన సదుపాయాల కొరకు సుమారుగా 10 క్వింటాలు బియ్యాన్ని జిల్లెలముడీ రమాదేవి, బిజెపి జిల్లా కార్యాలయము నందు జిల్లా అధ్యక్షుడు శెగ్గెం శ్రీనివాసరావుకి అందజేశారు. ఈ పూజా కార్యక్రమం విశ్వహిందూ పరిషత్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రెటరీ యక్కలి రాఘవులుకి పంపించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాయపాటి అజయ్ కుమార్, మాకినేని అమరశింహం, బొద్దులూరి ఆంజనేయులు, దండు శ్రీనివాసరావు, కాటా రాధాకృష్ణ, ధన మూర్తి తదితరులు పాల్గొన్నారు.

